హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

విలేకరులు కావలెను
పీపుల్స్ న్యూస్ దినపత్రిక
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ :
9866330400

www.peoplesnews.in తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 202 గురువారం, ఏప్రిల్ 03, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

## మాపై ఆధిపత్యం వద్దు.. గల్లీలోకి రావాల్సిందే..

- ప్రధానిపై సీఎం రేవంత్ కామెంట్స్
- మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి?
- ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జన
- పోరు గర్జనలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"



**న్యూఢిల్లీ,2:** బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు నియమించామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇల్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. **రాహుల్ మాట ప్రకారం...** బీసీలకు 42% రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి వివరాలు 2లో

## లోక్‌సభలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

- చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు
- లేకుంటే పార్లమెంట్ స్థలం కూడా వక్ఫ్‌దే అంటారు
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 2:** వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రా యాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు.

## ఎస్ఎల్‌బిసిపై కీలక ప్రకటన చేసిన పొంగులేటి



**నాగర్‌కర్నూల్:** ఎస్ఎల్‌బిసిలో ప్రమాదం జరిగి 40 రోజులు దాటుతున్న వేళ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రమాదం జరగడం అత్యంత బాధకరమని మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ వివరాలు 2లో

## సర్దార్ సర్వాయి పాపన్న ధీరత్వానికి ప్రతీక : కేటీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్2:** తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కేటీఆర్ నివాళులర్పించారు. రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిది అని కొనియాడారు. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని చాటడానికి ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారి కంగా నిర్వహించాలని అప్పటి కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ పోరాటయోధుడి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను అని పేర్కొన్నారు. జోహార్ సర్వాయి పాపన్న! అని కేటీఆర్ నినదించారు. **సబ్బండ వర్గాల సమానత్వానికి**



**పాటుపడిన పాపన్న :హరీశ్‌రావు...** బహుజన పోరాట యోధుడు, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం వివరాలు 2లో



## వక్ఫ్ బిల్లు అతిపెద్ద సంస్కరణ: అమిత్ షా

**న్యూఢిల్లీ:** వక్ఫ్ బిల్లుకు మెజారిటీ వర్గాల మద్దతు ఉందని.. వక్ఫ్ బిల్ల అంశంపై విపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నాయని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. వక్ఫ్ బిల్లుపై మైనార్టీల్లో అపోహలు సృష్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. వక్ఫ్ బిల్లు అతిపెద్ద సంస్కరణ అని ఆయన పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగబద్ధమే అని చెప్పారు. కొన్ని పార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నాయని దుయ్యబట్టారు. తెలంగాణ, హరియాణా, యూపి వంటి వివరాలు 2లో

## ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుంటాం

- అభివృద్ధిలో ముందుకు నడిపిస్తాం
- కనిగిరిలో సీబీజీ ప్లాంట్ భూమిపూజలో లోకేశ్

**ఒంగోలు,ఏప్రిల్ 02:** ప్రకాశం జిల్లాని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. కనిగిరి నియోజక వర్గంలో సీబీజీ ప్లాంట్ కు భూమి పూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతు.. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకొచ్చేది పౌరుషం, ప్రేమ.. 2019లో ఎదురు గాలి ఉన్నా నాలుగు సీట్లు గెలిపించారు.. 2024లో 10 సీట్ల లో గెలిపించారు. అమరావతి రాజధానిగా అందరి ఆమోదంతో ప్రకటించాం.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది.. వాటాలు ఇవ్వలేదని రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు తరిమేశారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి తెచ్చిన ప్రాజెక్టు గురించి చెప్పమని పులివెందుల ఎమ్మెల్యే కి సవాల్ చేశాను.. కానీ పులివెందుల ఎమ్మెల్యే నుండి సౌండ్ లేదు..




ఐదు సంవత్సరాల్లో 20 లక్షల వివరాలు 2లో

## భూములు అమ్మితే ఖబర్దార్..మేము రక్షణగా ఉంటాం:ఎంపి ఈటల




**హైదరాబాద్:** హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ (హెచ్‌సి యూ) భూముల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ హెచ్చరించారు. ఆ భూములకు తాము రక్షణగా ఉంటామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా ఢిల్లీలో బుధవారం భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు, శాసనసభ సభ్యులంతా ధర్నా నిర్వహించారు. విద్యార్థులకు సంఘీభావంగా బిజెపి శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలందరూ కూడా ఢిల్లీకి వచ్చారు. అంతా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల బలిదానంతో వచ్చిన భూముల అమ్మకాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 1969లో మా రాష్ట్రం మాకు కావాలని తెలంగాణ సమాజం, వివరాలు 2లో

## మాజీ సీఎం లాలూకు అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు



**బిహార్:** బిహార్ మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అస్వస్థతకు గురయ్యారు. బుధవారం పాట్నా విమానాశ్రయానికి తరలిస్తుండగా ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రికి తరలించారు. సాయంత్రం 4.05 గంటలకు ఢిల్లీకి ఎయిర్ ఇండియా విమానం ఎక్కాల్సిన ఆయనను పాట్నాలోని పరాస్ ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలుస్తోంది.గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న లాలూ ప్రసాద్ రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగడంతో ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారినట్లు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ప్రస్తుతం వైద్య నిపుణులు ఆయన పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. అధునాతన చికిత్స కోసం ఆయనను ఎయిర్ అంబులెన్స్ ద్వారా ఢిల్లీలోని ఎయిమ్స్‌కు తరలించే అవకాశం ఉంది.

## జామ్‌నగర్‌లో కూలిన జాగ్వార్ యుద్ధ విమానం..

**జామ్‌నగర్:** గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో జాగ్వార్ యుద్ధ విమానం కూలిపోయింది. ఈ విషయాన్ని భారత రక్షణ వర్గాలు తెలిపాయి. జామ్‌నగర్‌లోని సువర్ద సమీపంలో బుధవారం రాత్రి ఈ సంఘటన జరిగింది. విమానంలో సాంకేతికత లోపం కారణంగా పొలంలో కుప్పకూలినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న ఎయిర్ పోర్ట్ అధికారులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు."భారత వైమానిక దళానికి చెందిన జాగ్వార్ యుద్ధ విమానం జామ్‌నగర్‌లో కూలిపోయింది. ఒక పైలట్ సురక్షితంగా బయటపడ్డాడు.. మరొకరి కోసం వెతుకుతున్నారు" అని ఎస్పీ ప్రేమ్‌సుఖ్ దేలు అన్నారు. కూలిపోయిన విమానం సాధారణ శిక్షణా కార్యక్రమంలో ఉన్నట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. ఈ ఘటనపై కోర్టు

గురువారం,
ఏప్రిల్ 03, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
2

# ఎస్ఎల్‌బిసిపై కీలక ప్రకటన చేసిన పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

రెడ్డి అన్నారు. బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లిస్తామని.. మరో 15 రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం ఆయన ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయక చర్యలను పరిశీలించారు.అయితే ఈ ప్రాజెక్టును ఎన్ని ఇబ్బందులు ఎదురైన పూర్తి చేస్తామని తెలిపిన మంత్రి ప్రమాద్ంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది చిక్కుకుపోగా.. ఇద్దరి మృతదేహాలను ఇప్పటివరకూ బయటకు తీశారు. మిగితా మృతదేహాలను ఇంకా గుర్తించాల్సి ఉంది.

# సర్దార్ సర్వాయి పాపన్న ధీరత్వానికి ప్రతీక : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కోసం పాటుపడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఘన నివాళులర్పించారు. పాపన్న గౌడ్ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు చాటేలా ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. పాలనలో సబ్బండ వర్గాలను భాగస్వామ్యం చేసి, వేలాది మంది దళిత, బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దింది బీఆర్ఎస్ ప్రభుత్వం. బహుజనుల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మకమైన పథకాలు, కార్యక్రమాలు అమలు చేసి వారి అభ్యున్నతికి పాటు పడింది. పాపన్న గౌడ్ గొప్ప సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో ముందుకు సాగుదాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చాము. మా బ్రాండ్ సిబిఎన్.. ఎన్నికల్లో సైకో పాలనకి బైబై చెప్పారు.. రాష్ట్రానికి అనేక కంపెనీ రాబోతున్నాయి.. రిలయన్స్ ఫౌండేషన్ ధీరుబాయి అంబానీ, సీఎం చంద్రబాబు కి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి.. ఏపీ అంటే స్పీడ్ ఆఫ్ బిజినెస్ అని చూపిస్తాం.. కంప్రెస్డ్ బయో గ్యాస్ ఎ÷-లాంట్ లు ఏపీలో పెట్టేందుకు రిలయన్స్ ముందుకు వచ్చిందని తెలిపారు. మొదటి ప్లాంట్ నిర్మాణం కనిగిరిలో చేస్తున్నాం.. ఈ పెట్టుబడుల ద్వారా ఏపీలో 2.50లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.. కనిగిరిలో యువగళంలో ఇచ్చిన మొదటి హామీని నిలబెట్టుకున్నాను. సిబిజి ఎ÷-లాంట్ వలన రైతులకు మేలు జరుగుతుంది.. ప్రకాశం జిల్లా ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది. అందరూ నా చేతులు గీరారు... కొంత మంది కొరికారు. కనిగి రిలో రైల్వే ప్రాజెక్టు కోసం కృషి చేస్తాం.. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.పవన్ కళ్యాణ్ ఏమనుకున్నా సాధించే వ్యక్తి.. పవన్ కళ్యాణ్ నాకు అన్న.. గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేశారు.. పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లి మళ్లీ నిధులు తీసుకువచ్చారు.. వైసీపీ పరిస్థితి చూస్తే జాలేస్తుంది.. వాళ్లు పని చేయరు.. ఇంకొకరిని పని చేయనివ్వరు.. సిబిజి ప్లాంట్ కి వైసీపీ నాయకులు అడ్డుపడొద్దు.. అడ్డుపడే వాళ్ళ పేర్లు రెడ్ బుక్ లోకి ఎక్కుతాయి.. సైకో పాలనకి తెలుగుదేశం పార్టీ తగ్గేదే లేదని ఆనాడే చెప్పా.. 94 శాతం సీట్లలో ఎన్డీఏ కూటమిని గెలిపించారు.. త్వ రలో ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేస్తామని లోకేష్ వెల్లడించారు.

# వక్ఫ్ బిల్లు అతిపెద్ద సంస్కరణ: అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)

అనేక రాష్ట్రాల్లో వక్ఫ్ భూములపై కేసులు ఉన్నాయని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను ప్రార్థన, ధార్మిక కార్యక్రమాలకు వినియోగిస్తే.. ఎలాంటి ఇబ్బంది లేదు కానీ.. అక్రమాలకు ఉపయోగిస్తేనే.. చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వక్ఫ్ ఆస్తులను అడ్డుపె ట్టుకొని కొందరు వందల కోట్లు సంపాదిస్తున్నారని అన్నారు. వక్ఫ్ ఉన్నది పేద ముస్లింల కోసమని.. దొంగల కోసం కాదని పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లు ముస్లింలకు మేలు చేసేదే తప్ప కీడు చేసేది కాదని అన్నారు. ఈ బిల్లులో ముస్లిమేతరులకు చోటు లేదని.. వక్ఫ్ ఆస్తుల సక్రమ వినియోగానికి తోడ్పడుతుందని.. వక్ఫ్‌లో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తుందని స్పష్టం చేశారు.

# ముగిసిన పదో తరగతి పరీక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్2:** విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి.టెన్త్ పరీక్షల కోసం 5,09,403 మంది రిజిస్టర్ చేసుకోగా.. మొత్తం 2,650 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు న్వహించిన ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

# మాపై ఆధిపత్యం వద్దు.. గల్లీలోకి రావాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి)

4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు.**అయిననూ హస్తిన పోయి రావలె...**

'మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ (మోదీ) రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడింది. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొళి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

# భూములు అమ్మితే ఖబర్దార్..మేము రక్షణగా ఉంటాం:ఎంపి ఈటల

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థిలోకం ఆనాడు ఉద్యమాలు చేసిందని తెలిపారు.369 మంది విద్యార్థులను ఆనాటి ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని గుర్తు చేశారు. ఆ విద్యార్థుల త్యాగ ఫలితంగా 6 పాయింట్ ఫార్ములాలో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు జరిగిందని ఈటల గుర్తు చేశారు. విశ్వవిద్యాలయం కోసం 2500 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత భూములు అమ్మకపోతే ఒక్క రోజు కూడా ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితి లేదని చెప్పి యూనివర్సిటీ భూములు అమ్ముతున్నారని మండిపడ్డారు. 400 ఎకరాల భూమిని 40 వేల కోట్లకు అమ్మి సర్కారు నడపాలనే సిగ్గుమాలిన పనికి రేవంత్ రెడ్డి సర్కార్ ఒడిగట్టిందని దుయ్యబట్టారు. యూనివర్సిటీ అధికారులు, విద్యార్థులు ఇందుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒక పక్క ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూళ్లు కట్టడానికి కనీసం స్మశాన వాటికలకు కూడా హైదరాబాద్‌లో స్థలం దొరకడం లేదని,ప్రభుత్వం రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా మారవద్దు కాంక్రీట్ జంగిల్‌గా హైదరాబాద్‌ను చేయవద్దని విద్యార్థులు మొక్కవోని ధైర్యంతో ఆందోళన చేస్తుంటే వారి మీద ప్రభుత్వం పోలీసుల్ని ఉసిగొల్పి దాడులు చేసి విద్యార్థుల రక్తం కళ్ల చూస్తున్నారని మండిపడ్డారు. వందల బుల్డోజర్లతో చెట్లను కూల్చివేసి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల విద్యార్థులు మద్దతు తెలుపుతున్నారని తెలిపారు.

# అడవులో వన్య ప్రాణాలు ఘోష వినపడటం లేదా..?

- హెచ్‌సీయూ ఘటన ఫలితం రేవంత్ అనుభవిస్తాడు
- రేవంత్‌ను జైలులో పెడితే కానీ.. రాష్ట్రం ప్రశాంతంగా ఉండదు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్2 :** ఎంతమంది మేధావులు, విద్యావంతులు హెచ్చరిస్తున్నా హెచ్‌సీయూ భూములను లాక్కుకుంటున్నారని.. ఇది ఫలితం రేవంత్‌రెడ్డి తప్పక అనుభవిస్తాడని ఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హెచ్‌సీయూ బయో డైవర్సిటీ పార్క్ విధ్వంసం, భూముల కుంభకోణంలో కాంగ్రెస్ గుంట నక్కల ముఠాపై వెంటనే సుమోటోగా కింది కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972లోని సెక్షన్ 29, అటవీ సంరక్షణ చట్టం 1980లోని సెక్షన్ 2, తెలంగాణ వాల్టా చట్టం 2002లోని సెక్షన్ 35 కింద కేసులు నమోదు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, అతనికి సహకరిస్తున్న మంత్రులందరిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి. అప్పుడే తెలంగాణ సురక్షితంగా ఉంటుంది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. ఊర్లలో ఎడ్ల బండి మీద ఇల్లు కట్టడానికి వాగు నుండి తట్ట ఇసుకను తీసుకపోతే ఆ బండిని సీజ్ చేసి స్టేషన్‌లో పెట్టే పోలీసులు, రెవెన్యూ అధికారులకు.. అడవిలో వన్యప్రాణుల ఘోష వినిపించడం లేదా..? బుల్డోజర్లు కనిపించడం లేదా? అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ ఎక్కడ? విద్యార్థులను కిరాయి ఉద్యమకారులన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి రియల్ దందాలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాఘవ కన్స్ట్రక్షన్స్ కడుతున్న కట్టడాలను ప్రజలు ఎవరూ కొనకుండా బహిష్కరించాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

# లోక్‌సభలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి.

# మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

- సమయాన్ని పొడిగించిన యాజమాన్యం



**హైదరాబాద్, ఏప్రిల్2:** హైదరాబాద్ నగరవాసులకు మెట్రో సేవలు ఎంతో కీలకంగా మారాయి. ఎందుకంటే నగరంలో ఏ ప్రదేశానికి వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య వల్ల చాలా సమయం పడుతుంది. అదే మెట్రోలో వెళితే.. నిముషాల్లో వెళ్లవచ్చు. అందుకే చాలామంది మెట్రోలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మెట్రో సేవల సమయాన్ని పొడిగించాలని ఎప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో. మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.

# అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును ఛేదించిన పోలీసులు

- వివాహేతర మోజులో పడి పిల్లలు, భర్తను చంపాలని కుట్ర
- పెరుగు అన్నం తినకపోవడంతో బయటపడ్డ భర్త
- విచారణలో విస్తుపోయే నిజాలు

**హైదరాబాద్, ఏప్రిల్2 :** వివాహేతర సంబంధాల కోసమే ఎంతకైనా తెగిస్తున్నారు. కట్టుకున్న భర్త, కన్న పిల్లలను సైతం చంపటానికి వెనుకాడటం లేదు. ఈ నేపథ్యంలోనే అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును పోలీసులు ఛేధించారు. ముగ్గురు పిల్లల మృతి కేసులో తల్లే విలన్ అని గుర్తించారు. విషం పెట్టి కడుపున పుట్టిన ముగ్గురు పిల్లలను తల్లే పాశవికంగా అంతమొందించినట్లు తేల్చారు. వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లలను హత్య చేసిందని నిర్ధారించారు. గత నెల 27న పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిందని.. తాను కూడా భోజనం చేసి అస్వస్థతకు గురైనట్టు నాటకం ఆడిందని పోలీసులు తేల్చారు. విచారణలో నిజం బయటపడటంతో తల్లి రజితను అరెస్ట్ చేశారు. భర్తను కూడా చంపాలని ఆమె డిసైడయ్యింది. అయితే అతను పెరుగన్నం తినకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. హైదరాబాద్ శివారు అమీన్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన చాలా సంచలనం సృష్టించింది. ముందుగా భర్తను అనుమానించారు పోలీసులు. లోతైన దర్యాప్తు తర్వాత భార్య రజిత బాగోతం బయటపడింది. కొన్నాళ్ల క్రితం రజిత టెన్త్ క్లాస్‌మేట్స్ గెట్ టుగెదర్‌కు వెళ్లింది. అక్కడ ఓ స్నేహితుడితో పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారనే కారణంతో వాళ్లను చంపాలని ప్లాన్ చేసింది. ఫిబ్రవరి 27 శుక్రవారం రాత్రి పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టి తినిపించింది. భర్త చెన్నయ్య ఆరోజు పెరుగు తినకుండా భోజనం ముగించాడు. తర్వాత వాటర్ ట్యాంకర్ డ్రైవింగ్ పనిపై బయటకు వెళ్లిపోయాడు. తిరిగొచ్చాక చూస్తే పిల్లలు విగతజీవులుగా పడి ఉన్నారు. ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 12 ఏళ్ల సాయికృష్ణ, 10 ఏళ్ల మధు ప్రియ, 8 ఏళ్ల గౌతమ్ మృతితో తీవ్ర విషాదం నెలకొంది. ఎందుకిలా జరిగిందో తనకు తెలియదని, తాను కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యానని రజిత చెప్పడంతో ఆమెను ఆస్పత్రిలో చేర్పించాడు భర్త. చివరికి విచారణలో ప్రియుడితో కలిసి రజిత చేసిన ఘోరం బయటపడింది. రజితతోపాటు ఆమె ప్రియుడూ ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నారు. వివాహేతర సంబంధం మోజులో పడి కడుపున పుట్టిన బిడ్డలను చంపుకోవటంపై స్థానికులు మండిపడుతున్నారు. ఆమెకు కఠిన శిక్ష వేయాలని కోరుతున్నారు.





## వెంకటాపూర్ మండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 02 (పీపుల్స్ న్యూస్):**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.బుదవారం వెంకట పూర్ మండలం కేంద్రం లో రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా సన్న బియ్యంతో భోజనం చేయడం లక్ష్యంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు.అనంతరం కల్యాణలక్ష్మి, షాది ముభారాక్ లబ్ధిదారులకు 36 మందికి చెక్కులను మంత్రి అందచేశారు.ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని,డిఎండి సిఎస్ఓ రాంపతి,ప్రజాప్రతినిధులు,తహసిల్దార్ గిరిబాబు,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ జడ్పీ పాఠశాల ఆవరణలో క్షుద్ర పూజలు






**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 02 (పీపుల్స్ న్యూస్):**ప్రభుత్వ పాఠశాల ఆవరణలో క్షుద్ర పూజలు చేసిన ఘటన ములుగు జిల్లాలో జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా వెంకటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పసుపు కుంకుమ నిమ్మకాయలు పెట్టి ముగ్గు పోసి క్షుద్ర పూజలు చేసినట్లు తెలిపారు దీంతో స్థానికులు భయం ఆందోళనకు గురవుతున్నారు కాగా బుధవారం జెడ్పీ పాఠశాలలో పదవ తరగతి చివరి పరీక్ష జరగనుంది

## ఘనంగా మెపా గౌరవ అధ్యక్షుడు బండి రాజు ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ముదిరాజులందరిపై ఉండాలి.**
**మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్.**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 02( పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా కేంద్రంలో'ని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో మెపా జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ అధ్వర్యంలో మెపా అధ్యక్షుడు బండి రాజు ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ విచ్చేసి బండి రాజు కి శాలువా తో సన్మానం చేసి కేక్ కట్ చేశారు అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మెపా ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు బండి రాజు ముదిరాజ్ కు మన ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఇంకా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, రానున్న రోజుల్లో ఉన్నతమైన స్థానంలో ఉండి ములుగు జిల్లా లో జాతి ఐక్యత కు కృషి చేయాలని తెలుపుతూ, ముదిరాజ్‌లు అందరు ఐక్యంగా ఉంటూ జాతి అభివృద్ధి'లో భాగస్వామ్యు లు కావాలని, పార్టీ సిద్ధాంతాలు వేరైనా జాతి సిద్దాంతం కోసం పని చేయాలని తెలియజేశారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామంలో జాతి బిడ్డల గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, మెపా అధ్యక్షుడు బండి రాజు ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ ముదిరాజ్, మహబుబబూబ్ జిల్లా అధ్యక్షుడు దండి అశోక్, చొప్పరి రాజేందర్, మానగాణి మల్లికార్జున్, పోలుదాసరి రాము,మల్లేబోయిన వెంకటేష్,అరవింద్,సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల సేవలను మరిచిపోవద్దు

**వారి ఆశయాలను కొనసాగించాలి.**
**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 02(పీపుల్స్ న్యూస్):**దేశం కోసం పేద పీడిత వర్గాల కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహనీయుల సేవలను మర్చిపోవద్దని,వారి ఆశయ సాధనను కొనసాగించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి కార్యక్రమమునకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ పేద పీడిత అన్ని వర్గాల పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన మహా గొప్ప వ్యక్తి సర్దార్ పాపన్న అని కొనియాడారు. మహనీయుల చరిత్రను భావితరాల వారికి అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రాజకీయ, ఉద్యోగలలో రిజర్వేషన్ కల్పించేందుకు శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించారని, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఢిల్లీలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. మొగులు సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వారిలో సర్దార్ పాపన్న ముందుండి పోరాటం చేశారని, పోరాటాలు చేసిన మహనీయులను నేటి యువతరం మర్చిపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పాపన్న ఆశయాలను కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ పూనుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి సి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, గౌడ సంఘం సభ్యులు రాజేందర్ గౌడ్, ముజ్జల భిక్షపతి,గౌడ కులసభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కళాకారుడు డా. శ్యామల్ నాయక్ కు అరుదైన గౌరవ సన్మాన సత్కారం

**రంగస్థలం కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి**
**నాటక సమాజ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు - తడక మల్ల రామచంద్రరావు..**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 02 (పీపుల్స్ న్యూస్):** ములుగు, తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ కేంద్రంగా 33 జిల్లాల రంగస్థల కళాకారుల సన్మాన కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు చిలపాక సదానందం అధ్యక్షతన ఘనంగా జరిగింది. కాగా ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తడకమల్ల రామచంద్రరావు, ఆకుల సదానందం, ప్రధాన కార్యదర్శి సాదు శ్యాంప్రసాద్ కార్యక్రమానికి హాజరై రాష్ట్రంలోని అన్ని జిల్లాల రంగస్థల, నాటక కళాకారులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సదానందం మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో కలలను అభివృద్ధి పరచాలని, ప్రతి జిల్లా నుండి కార్యక్రమాలు జరపాలని, ఇట్టి కార్యక్రమాలకు జరిపే కళాకారులకు ప్రభుత్వం పెన్షన్స్ ఇవ్వాలని,సారథి కళాకారులలో రంగస్థలం కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అంతేకాకుండా ఇందిరమ్మ గృహ నిర్మాణాలు చేపట్టి కళాకారులకు అందజేయాలని, దీనితోపాటు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన సంక్షేమ కార్యక్రమాలలో రంగస్థల కళాకారులకు ప్రదర్శనలు చేసే అవకాశం కల్పించాలని ఇట్టి విషయాలను లేక ద్వారా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు అందించడం జరిగిందని దీనితో ఆయన రంగస్థలం కళాకారులకు తగు సముచిత న్యాయం చేస్తానని తెలిపారని కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు సదానందం తెలిపారు. అనంతరం ములుగు జిల్లా రంగస్థల కళాకారుడు( ఘంటసాల పాటల ) ఆలాపకుడు డా.పోరిక శ్యామల్ నాయక్, బూసి కొండ రవీందర్, కళారంగ వ్యవస్థాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు బాలాజీ, వరంగల్ సదానంద చారి, శర్మ తోపాటు తదితర కళాకారులు పాల్గొన్నారు.

# అడవిలోని చెట్ల ను నరకాకుండా రక్షించాలి

**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 02( పీపుల్స్ న్యూస్):**అడవిలోని చెట్ల ను నరకాకుండా రక్షించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు.బుదవారం తాడ్వాయి మండలం కేంద్రం లోని సమ్మక్క సారక్క కల్యాణ మండపంలో గుత్తి కోయ గిరిజనులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క గుత్తి కోయ గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు, కరెంట్ సమస్య,వాటర్ సమస్య,రేషన్ కార్డ్స్ మంజూరు చేయాలని గుత్తి కోయ గిరిజనులు కోరారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్రాగు నీటి సమస్య రాకుండా వాటర్ మీకు ట్యాంకర్‌లతో మీ గ్రామాలకు పంపిస్తానని, త్వరలో బోర్లు వేయిస్తానని,అడవులను నరకకుండా కాపాడాలని సూచించారు. అనంతరం మంత్రి సీతక్క గుత్తి కోయ గిరిజన కుటుంబాలకు రేషన్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ,ఎఫ్ డి ఓ, డి ఎస్ పి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్,మండల ప్రత్యేక అధికారి రాంపతి, మండలాధికారులు, ప్రజాప్రతినిధులు, జిల్లాలోని 84 గుత్తికొయ గ్రామాలముఖ్యమైనపెద్దలు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడానికే వడ్డీ లేని రుణాల మంజూరు





**పదిమందికి ఉపయోగపడే విధంగా ఎదిగిన స్వయం సహాయక సంఘాలు.**
**మహిళల చేతిలో డబ్బు ఉంటే కుటుంబం గ్రామం బాగుపడుతుంది.**
**వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.**
**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 02( పీపుల్స్ న్యూస్):**మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నదని, నేడు స్వయం సహాయక సంఘాలు 10 మందికి సహాయపడే విధంగా ఎదిగాయని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి ఇంట్లోని మహిళా చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబంతో పాటు ఆ గ్రామం బాగుంటుందని అభిప్రాయపడ్డారు.బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే నిర్వహించిన సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్, డి ఆర్ డి ఓ సంపత్ రావు అధ్యక్షతన జరిగే ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సెర్ప్ సీ ఈ ఓ దివ్య, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇప్పటివరకు 250 వందల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని, రాష్ట్రంలో 67 లక్షల మంది డ్వాక్రా గ్రూప్ మహిళలు ఉన్నారని తెలిపారు. గత 30 సంవత్సరాల క్రితం పది రూపాయల పొదుపుతో ఏర్పడిన స్వయం సహాయక బృందాలు నేడు క్రమ శిక్షణతో మెలుగుతూ కోట్లాది రూపాయలను పొదుపు చేసుకొని అవసరాల కోసం వాడుకుంటు, పది మందికి ఉపాధి కల్పన కోసం తీసుకున్న రుణాలకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని వివరించారు. ఆర్థిక స్వాలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని, వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మహిళల పేరుపైనే అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంట్లో నీ ప్రతి మహిళ చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబానికి ఎంతగానో దోహద పడతాయని, గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారడంతో రామప్ప, లక్నవరం, భోగత జలపాతం, సమ్మక్క సారలమ్మ జాతర, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లాంటి ప్రాంతాలలో మహిళలు పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించిందని దీంతో మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలంతా ఒకే జాతి అని, 15 సంవత్సరాలు నిండిన యువతులను సంఘాలలో చేర్పించిన పక్షంలో వారు సైతం ఆర్థికంగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ మహిళ సైతం కన్నీరు పెట్టకుండా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడిలా మహిళలకు చేయూత అందిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని కోరారు.అనంతరం మంత్రి సీతక్క మహిళ సంఘాలకు చెక్కులను అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు పి డి, ఎంపిడిఓ, డి పి ఎం, మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పుతిన్ ఆటలో ట్రంప్ క్లీన్ బౌల్డ్

**అమెరికా :**పుతిన్ ఆటలో ట్రంప్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు.. నిజంగా నిజమే ఇదీ.. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి మూడు నెలలు గడిచాయి. ఈ స్వల్ప కాలంలోనే ఆయన అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా అక్రమ వలసలపై కఠినంగా వ్యవహరించడం, ప్రపంచ దేశాలపై సుంకాలను విధించడం వంటి చర్యలు ఆయన విధానాలకు అద్దం పట్టాయి. ఎన్నికల సమయంలో తాను అధికారంలోకి వస్తే యుద్ధాలను ఆపేస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. అయితే, ఆయన ప్రయత్నాలు ఇప్పటివరకు ఫలించలేదు. ముఖ్యంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ముగించేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు మధ్య సత్సంబంధాలు కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ సంబంధాల ద్వారా తన లక్ష్యాలను నెరవేర్చుకోవడంపై ట్రంప్ దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు పలకాలని ఆయన ప్రయత్నిస్తున్నారు. ఉక్రెయిన్‌ను బేషరతుగా లొంగిపోవాలని ఒప్పించే ప్రయత్నం చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కూడా చర్చలు జరిపారు. అయితే, పుతిన్ పెడుతున్న షరతులు అమెరికాకు ఆమోదయోగ్యంగా లేవు.ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా వ్యూహాత్మక పైచేయి సాధించింది. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసినప్పటి నుండి, పుతిన్ ఉక్రెయిన్‌ను తన ప్రభావంలో ఉంచుకోవడం, విస్తరణను అడ్డుకోవడం, ఉక్రెయిన్ సార్వభౌమత్వాన్ని బలహీనపరచడం వంటి లక్ష్యాలను కలిగి ఉన్నాడు. 2025లో ట్రంప్ రెండవసారి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత, ఆయన ఈ యుద్ధాన్ని త్వరగా ముగించాలని భావించి పుతిన్‌తో చర్చలు ప్రారంభించారు. 2025 ఫిబ్రవరి 12న జరిగిన ఒక ఫోన్ సంభాషణలో, ట్రంప్ యుద్ధాన్ని ఆపడానికి ఒక ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నించారు. అయితే పుతిన్ తన షరతులను నెగ్గించుకున్నారు. ఉక్రెయిన్‌లోని రష్యా ఆక్రమిత ప్రాంతాలను వదులుకోవడం 'అసాధ్యం' అని ట్రంప్ బృందం అంగీకరించడం , సభ్యత్వాన్ని విరమించుకోవాలని ఉక్రెయిన్‌పై ఒత్తిడి తేవడం వంటివి పుతిన్ లక్ష్యాలకు అనుగుణంగా జరిగాయి.ట్రంప్ విదేశాంగ విధానం రష్యాకు అనుకూలంగా మారింది. ట్రంప్ ఎల్లప్పుడూ పుతిన్‌ను వ్యక్తిగతంగా గౌరవించారు. అతన్ని 'తెలివైన' మరియు 'ప్రాగ్మాటిక్' నాయకుడిగా అభివర్ణించారు. 2025లో ఆయన అధ్యక్ష పదవి ప్రారంభమైన తరువాత, ట్రంప్ అమెరికా విదేశాంగ విధానాన్ని రష్యాకు అనుకూలంగా మార్చారు. ఉదాహరణకు, ఉక్రెయిన్‌కు సైనిక సహాయాన్ని నిలిపివేయడం, సంబంధాలను బలహీనపరచడం.. రష్యాతో ఆర్థిక ఒప్పందాలను ప్రోత్సహించడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ నిర్ణయాలు పుతిన్‌కు అమెరికా నుండి ఒత్తిడిని తగ్గించాయి. అతని ఆర్థిక, రాజకీయ స్థితిని బలపరిచాయి. మార్చి 18న జరిగిన రెండవ సంభాషణలో, ట్రంప్ – పుతిన్ ఉక్రెయిన్‌లో శాంతి స్థాపన కోసం ద్వైపాక్షిక చర్చలను కొనసాగించాలని నిర్ణయించారు. ఇది యూరప్ , ఉక్రెయిన్‌ను ఒంటరిగా వదిలివేసే ంది.పుతిన్ తన



దౌత్యపరమైన తెలివితేటలతో ట్రంప్‌ను అధిగమించారు. ట్రంప్‌కు త్వరగా విజయం సాధించాలనే కోరిక.. 'డీల్‌మేకర్' అనే ఇమేజ్‌ను పుతిన్ తన ప్రయోజనం కోసం ఉపయోగించుకున్నారు. ట్రంప్ ఎన్నికల ప్రచారంలో యుద్ధాన్ని '24 గంటల్లో' ముగించగలనని చెప్పినప్పటికీ, పుతిన్ చర్చలను ఆలస్యం చేస్తూ తన షరతులను బలంగా విధించారు. మార్చిలో జరిగిన చర్చలలో, పుతిన్ పూర్తి స్థాయిలో కాల్పుల విరమణకు బదులుగా కేవలం శక్తి మౌలిక సదుపాయాలపై దాడులను 30 రోజుల పాటు నిలిపివేయడానికి మాత్రమే అంగీకరించారు. ఇది ట్రంప్ ఆశించిన దానికంటే చాలా తక్కువ. ఈ విధంగా, పుతిన్ ట్రంప్‌ను తన వ్యూహంలో భాగంగా మార్చుకున్నారు. అతని తొందరపాటు స్వభావాన్ని తన లాభం కోసం ఉపయోగించుకున్నారు. ట్రంప్‌తో సంబంధాల ద్వారా పుతిన్ రష్యాను మళ్లీ ప్రపంచ శక్తిగా నిలబెట్టారు. ట్రంప్ రష్యాను తిరిగి చేర్చాలని సూచించడం, ఆర్థిక ఆంక్షలను సడలించడం.. మధ్యప్రాచ్యంలో రష్యా పాత్రను గుర్తించడం వంటివి పుతిన్‌కు పెద్ద విజయాలుగా చెప్పవచ్చు. ఈ చర్యలు రష్యాను అంతర్జాతీయంగా ఒంటరిగా ఉంచే ప్రయత్నాలను బలహీనపరిచాయి. బైడెన్ పరిపాలన దీనిని గట్టిగా అమలు చేసింది. పుతిన్ సాధించిన విజయాన్ని కేవలం సైనిక విజయం కంటే రాజకీయ , దౌత్యపరమైన విజయంగా చూడాలి. ట్రంప్ యొక్క రష్యా-అనుకూల విధానాలు, ఉక్రెయిన్‌పై ఒత్తిడి , చర్చలలో పుతిన్ షరతులను అంగీకరించడం ద్వారా, పుతిన్ తన దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించారు. ట్రంప్ ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాలనే ఆశతో పుతిన్‌తో సన్నిహితంగా పనిచేసినప్పటికీ, చివరికి రష్యా ఆధిపత్యాన్ని బలపరిచే ఒప్పందాలకు దారితీసేలా చేశారు. ఈ విధంగా, పుతిన్ తన వ్యూహాత్మక తెలివితో చెప్పవచ్చు.

# భూముల వ్యవహారం రంగంలోకి కేంద్రం.. ఏం జరుగనుంది



**హైదరాబాద్ :**హైదరాబాద్ నగరంలోని అత్యంత విలువైన ప్రాంతమైన గచ్చిబౌలిలోని కంచ ప్రాంతంలో ఉన్న 400 ఎకరాల భూముల వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ భూములను పరిరక్షించాలంటూ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, ప్రతిపక్ష పార్టీల నాయకులు గత కొంతకాలంగా పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్నారు. ఈ అంశం జాతీయ స్థాయిలోనూ చర్చనీయాంశంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం స్పందించింది.కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఈ వ్యవహారంపై సీరియస్‌గా దృష్టి సారించింది. కంచ గచ్చిబౌలి భూములపై సమగ్రమైన వాస్తవ నివేదికను పంపాల్సిందిగా తెలంగాణ అటవీ శాఖను తాజాగా ఆదేశించింది. ఈ మేరకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికంగా సమాచారం అందించింది.– కోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని సూచనఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. న్యాయస్థానాలు ఇప్పటికే వెలువరించిన తీర్పులను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకొని ఈ వ్యవహారాన్ని ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా, అటవీ చట్టాలకు లోబడి తక్షణమే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని ఈ వివాదాస్పద భూమికి సంబంధించిన పూర్తి స్థాయి వాస్తవ నివేదికను, ఇప్పటివరకు తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో సమర్పించాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దీంతో ఈ వ్యవహారంపై కేంద్రం ఎంత సీరియస్‌గా ఉందో స్పష్టమవుతోంది.– విద్యార్థుల ఆందోళనలు, పార్లమెంటులోనూ చర్చగత కొంతకాలంగా హెచ్‌సీయూ విద్యార్థులు, వివిధ విద్యార్థి సంఘాలు ఈ 400 ఎకరాల భూములను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ భూములు పచ్చని అడవి ప్రాంతమని, వీటిని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని వారు వాదిస్తున్నారు. విశ్వవిద్యాలయానికి చెందిన ఈ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ అంశం రాష్ట్ర స్థాయిలో రాజకీయంగానూ వేడిని రాజేసింది. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం విద్యార్థుల ఆందోళనకు మద్దతు తెలుపుతూ ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. అంతేకాకుండా భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి చెందిన పార్లమెంటు సభ్యులు ఈ అంశాన్ని పార్లమెంటు ఉభయ సభల్లోనూ లేవనెత్తారు. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించక తప్పలేదు.– కేంద్రం ఆదేశాలతో కదలిక వస్తుందా?కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ తెలంగాణ అటవీ శాఖను వాస్తవ నివేదిక కోరడం ఈ వ్యవహారంలో ఒక కీలక పరిణామంగా చూడవచ్చు. కేంద్రం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. న్యాయస్థానాల తీర్పులు, అటవీ చట్టాల ప్రకారం ఈ భూముల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.మొత్తానికి హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం కేంద్ర ప్రభుత్వ జోక్యంతో కొత్త మలుపు తిరిగింది. విద్యార్థుల ఆందోళనలు, ప్రతిపక్షాల ఒత్తిడి, పార్లమెంటులో చర్చల నేపథ్యంలో కేంద్రం స్పందించడం ఈ అంశానికి మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. రానున్న రోజుల్లో ఈ వ్యవహారం ఎలా ముందుకు సాగుతుందో చూడాల్సి ఉంది.

# ఎలన్ మస్క్ టాప్.. ఫోర్బ్స్ జాబితాలో మళ్లీ నంబర్ 1

**అమెరికా :**ప్రఖ్యాత ఫోర్బ్స్ పత్రిక విడుదల చేసిన ప్రపంచ సంపన్నుల జాబితాలో మరోసారి ఎలాన్ మస్క్ తన ఆధిపత్యాన్ని చాటుకున్నారు. గతేడాది కంటే ఏకంగా 147 బిలియన్ డాలర్ల సంపదను పెంచుకుని, మొత్తం 342 బిలియన్ డాలర్ల నికర విలువతో మస్క్ ఈ జాబితాలో మొదటి స్థానాన్ని దక్కించు కున్నారు. ఈ పరిణామం కేవలం ఒక వ్యక్తి సాధించిన ఆర్థిక విజయం మాత్రమే కాదు.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకుంటున్న కీలక మార్పులకు, అమెరికా యొక్క ఆర్థిక శక్తికి నిదర్శనంగా నిలుస్తోంది.ప్రపంచవ్యాప్తంగా బిలియనీర్ల సంఖ్యను పరిశీలిస్తే, అమెరికా సంయుక్త రాష్ట్రాలు 902 మంది బిలియనీర్లతో మొదటి స్థానంలో ఉంది. చైనా 516 మంది బిలియనీర్లతో రెండవ స్థానంలో ఉండగా, భారతదేశం 205 మంది బిలియనీర్లతో మూడవ స్థానంలో నిలిచింది.భారతదేశానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థాన ంలో ఉన్నారు. తద్వారా ఆసియాలోనే అత్యంత సంపన్నుడైన భారతీయుడిగా ఆయన కొనసా గుతున్నారు. మరోవైపు, గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానాన్ని దక్కించుకున్నారు. ఆయన ఆసియాలో నాల్గవ అత్యంత ధనవంతుడు. భారతదేశంలో రెండవ అత్యంత ధనవంతుడు.ఇతర ఆసియా బిలియనీర్లలో చైనాకు చెందిన జాంగ్ యిమింగ్ 65.5 బిలియన్ డాలర్లతో 23వ స్థానంలోనూ, జాంగ్ షాన్షాన్ 57.7 బిలియన్ డాలర్లతో 26వ స్థానంలోనూ ఉన్నారు.ఈ సంవత్సరం ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో 288 మంది కొత్తవారు చేరారు. వారిలో రాక్ స్టార్ బ్రూస్ స్ప్రింగ్స్టీన్ (1.2 బిలియన్ డాలర్లు), హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్



స్క్వార్జెనెగర్ (1.1 బిలియన్ డాలర్లు), మరియు హాస్యనటుడు జెర్రీ సీన్ఫెల్డ్ (1.1 బిలియన్ డాలర్లు) వంటి ప్రముఖులు ఉన్నాం ు. అయితే, ఈ కొత్తవారిలో హెడ్జ్ ఫండ్ లెజెండ్ జిమ్ సైమన్స్ భార్య మార్లిన్ సైమన్స్ (31 బిలియన్ డాలర్లు) అత్యంత సంప ్నురాలు. జిమ్ సైమన్స్ గత ఏడాది మేలో మరణించారు.– మస్క్ సంపద పెరుగుదలకు కారణాలేమిటి?ఎలాన్ మస్క్ సంపద ఒక్క ఏడాదిలోనే ఊహించని స్థాయిలో పెరగడానికి అనేక కారణాలున్నాయి. ప్రధానంగా ఆయన సారథ్యం వహిస్తున్న టెస్లా , స్పేస్‌ఎక్స్ కంపెనీల అద్భుతమైన పనితీరు ఇందుకు దోహదపడింది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో తిరుగులేని శక్తిగా ఎదిగిన టెస్లా, ప్రపంచవ్యాప్తంగా తన మార్కెట్‌ను విస్తరించుకుంటూ పోతోంది. పర్యావరణ అనుకూలమైన రవాణాకు పెరుగుతున్న డిమాండ్‌ను టెస్లా సమర్థంగా అందిపుచ్చుకుంటోంది. దీంతో కంపెనీ షేర్ల విలువ ఆకాశా న్నంటింది.మరోవైపు స్పేస్‌ఎక్స్ అంతరిక్ష పరిశోధన, ప్రయోగ రంగంలో విప్లవాత్మక మా ంర్పులు తీసుకొస్తోంది. తక్కువ ఖర్చుతో రాకెట్లను ప్రయోగించగల సామర్థ్యం, పునర్వినియోగ రాకెట్ల అభివృద్ధి వంటి అంశాలు స్పేస్‌ఎక్స్‌ను ఈ రంగంలో తిరుగులేని శక్తిగా మార్చాయి. ఇటీవల స్పేస్‌ఎక్స్ చేపట్టిన అనేక విజయ ంవంతమైన ప్రయోగాలు, భవిష్యత్తులో అంతరిక్ష పర్యాటకం .. ఇతర అంతరిక్ష సంబంధిత వ్యాపారాలపై ఉన్న అంచనాలను పెంచాయి. ఈ పరిణామాలన్నీ మస్క్ సంపద వృద్ధికి గణనీయంగా తోడ్పడ్డాయి. వీటితో పాటు మస్క్ ఇతర వ్యాపారాలు.. పెట్టుబడులు కూడా ఆయన సంపదను పెంచడంలో తమ వంతు పాత్ర పోషించాయి. ఆయన ఆలోచనలు, ఆవిష్కరణలపై ఉన్న నమ్మకం పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది.– అమెరికా – బిలియనీర్ల కేంద్రం:ఫోర్బ్స్ జాబితాలో అమెరికా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. ఏకంగా 902 మంది బిలియనీర్లతో అమెరికా ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో బిలియనీర్లు ఉన్న దేశంగా నిలిచింది. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థ యొక్క శక్తిని, ఇక్కడ వ్యాపారాలకు ఉన్న అనుకూలమైన వాతావరణాన్ని తెలియజేస్తోంది. అమెరికాలో సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలకు పెద్దపీట వేయడం, బలమైన పెట్టుబడి వ్యవస్థ ఉండటం వంటి కారణాల వల్ల ఎక్కువ మంది సంపన్నులు ఇక్కడ కేంద్రీకృతమయ్యారు. ప్రపంచంలోని అనేక విజయవంతమైన టెక్ కంపెనీలు అమెరికాలోనే ఉన్నాయి. ఈ కంపెనీలు భారీగా లాభాలు ఆర్జించడమే కాకుండా, అనేక మందిని బిలియనీర్లుగా మార్చాయి.అయితే, ఇక్కడ ఒక ప్రశ్న తలెత్తుతుంది. ఇంత పెద్ద సంఖ్యలో సంపన్నులు ఉండటం దేశ ఆర్థిక వ్యవస్థకు మంచిదేనా? ఒకవైపు ఇది ఆర్థికాభివృద్ధికి సూచికగా కనిపించినప్పటికీ, ఉంది.

## సునామీ ముప్పుతో వణుకుతున్న జపాన్.. 3లక్షల మంది ప్రాణాలకు ప్రమాదం

**జపాన్ :**జపాన్‌ను అతి త్వరలో భారీ భూకంపం ముంచెత్తే ప్రమాదం ఉందని నిపుణులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. ఈ విపత్తు సంభవిస్తే దాదాపు 3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జపాన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ భూకంపం కేవలం ప్రాణనష్టాన్నే కాకుండా, భారీ విధ్వంసానికి కూడా దారితీస్తుందని, సునామీలు సంభవించి దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా పతనమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.భూకంపం సంభవించిన వెంటనే సహాయక చర్యలు చేపట్టేందుకు రెస్క్యూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఇప్పటికే అన్ని అత్యవసర సేవలను సిద్ధంగా ఉంచారు. ఇటీవలే మయన్మార్‌లో సంభవించిన శక్తివంతమైన భూకంపం కారణంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తుచేస్తూ, జపాన్ కూడా అలాంటి పరిస్థితిని ఎదుర్కోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని నిపుణులు నొక్కి చెబుతున్నారు.ఈ నేపథ్యంలో జపాన్ ప్రభుత్వం ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తోంది. భూకంపం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తోంది.



ముఖ్యంగా తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, సునామీ హెచ్చరికలు జారీ చేసిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచిస్తున్నారు.జపాన్‌లో తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. అయితే, రానున్న భూకంపం తీవ్రత చాలా ఎక్కువగా ఉండొచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. టెక్టోనిక్ ప్లేట్ల కదలికల కారణంగా ఈ ప్రమాదం పొంచి ఉందని వారు వివరిస్తున్నారు. గతంలో వచ్చిన భారీ భూకంపాల వల్ల జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈసారి మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రజలు భయాందోళన చెందకుండా, ధైర్యంగా పరిస్థితిని ఎదుర్కోవాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రభుత్వం అన్ని విధాలా సహాయం చేయడానికి సిద్ధంగా ఉందని భరోసా ఇస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని, అత్యవసర కిట్‌ను సిద్ధంగా ఉంచుకోవాలని, అధికారుల సూచనలను తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మధురవాడలో ప్రేమోన్మాది ఘాతుకం యువతిపై దాడి, అడ్డొచ్చిన తల్లి హత్య

**విశాఖపట్నం :**విశాఖపట్నం జిల్లా మధురవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన చోటు చేసుకుంది. స్వయంకృషి నగర్ లో ఒక యువతి పైన, ఆమె తల్లి పైన ఒక ఉన్మాది ఘాతుకానికి పాల్పడ్డాడు. ప్రేమ పేరుతో యువతిపైన దాడి చేసిన వ్యక్తి అడ్డొచ్చిన తల్లిని కూడా హతమార్చాడు. మధురవాడలో గత కొంతకాలంగా నవీన్ అనే వ్యక్తి దీపిక అనే యువతిని ప్రేమిస్తున్నానని వేధింపులకు పాల్పడుతున్నాడు. అయితే దీపిక నవీన్ ప్రేమను నిరాకరించింది.ప్రేమ పేరుతో యువతిపైన, ఆమె తల్లిపైన దాడిదీంతో ఈరోజు మధ్యాహ్నం దీపిక ఇంటికి నేరుగా వెళ్లిన నవీన్ ఆమెపైన దాడికి పాల్పడ్డాడు. దీపిక పైన, ఆమె తల్లి పైన విచక్షణ రహితంగా కత్తితో దాడి చేశాడు. దీపిక గొంతు కట్ చేసిన నవీన్, ఈ దాడిలో అడ్డొచ్చిన యువతి తల్లి లక్ష్మీ పైన కూడా దాడి చేశాడు. దీంతో ప్రేమోన్మాది దాడిలో యువతి తల్లి లక్ష్మీ మృతి చెందింది.ప్రస్తుతం నవీన్ పరారీలో ఉన్నాడు. శ్రీకాకుళంలో నవీన్ సెల్ ఫోన్ సిగ్నల్ ద్వారా ట్రేస్ చేసిన పోలీసులు, నవీన్ ను పట్టుకున్నట్లు సమాచారం. నవీన్ ను



పట్టుకోవడానికి శ్రీకాకుళానికి ఒక ప్రత్యేకబృందాన్ని పంపించారు. శ్రీకాకుళంలో నిందితుడు బూర్జ మండలంలో అదుపులోకి తీసుకున్నట్టు సిపి బాగ్చి తెలిపారు. అయితే వీరిద్దరి ప్రేమవ్యవహారం ఇరు కుటుంబాలకు తెలుసని పెళ్లి కూడా చేయాలని భావించారని, కానీ అబ్బాయి ప్రవర్తన నచ్చక మళ్లీ విరమించుకున్నారని సీపీ తెలిపారు.దీపికకు ఆస్పత్రిలో చికిత్స, తల్లి మృతిఇక ఘటనా స్థలానికి వెళ్లి ఆధారాలు సేకరిస్తున్న విశాఖ సిపి ఈ కేసును చాలా సీరియస్ గా తీసుకుని, దర్యాప్తు చేస్తున్నారు. ప్రేమోన్మాది దాడిలో గొంతు కట్ అయిన దీపికను స్థానికులు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ప్రేమోన్మాది దాడి ఘటనలో దీపిక తల్లి లక్ష్మీ మృతిచెందగా , యువతి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఇక విశాఖలో ప్రేమోన్మాది దాడి చేసిన ఘటన పైన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.చంద్రబాబు, హోం మంత్రి ఏమన్నారంటేబాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. దాడిని అడ్డుకునే క్రమంలో దీపిక తల్లి ప్రాణాలు కోల్పోవడం విచారకరమని చంద్రబాబు పేర్కొన్నారు. కాగా ప్రేమోన్మాది దాడి ఘటన పైన ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విశాఖ పోలీస్ కమిషనర్ శంఖభత్ర బాగ్చీ తో ఫోన్లో మాట్లాడిన వంగలపూడి అనిత బాధితురాలి ఆరోగ్య పరిస్థితి పైన ఆరా తీశారు.దీపికకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. దాడికి పాల్పడిన వ్యక్తిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. అయితే ఈ ఘటనలో యువతి కూడా మరణించినట్టు వార్తలు వస్తున్న క్రమంలో పోలీసులు యువతికి చికిత్స జరుగుతుందని స్పష్టం చేశారు.

## ఏసీలు వాడుతున్నారా కరెంట్ బిల్ తక్కువ రావాలంటే ఇలా చెయ్యండి

**హైదరాబాద్ :**ఈసారి ఎండలు మండుతాయని వాతావరణ శాఖాధికారులు చెప్పారు. ఇప్పటికే విపరీతమైన ఎండలు రెండు తెలుగు రాష్ట్రాలలో నమోదవుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగాయి. ఉదయం 10 దాటిన తర్వాత బయటికి వెళితే చెమటతో, ఉక్కపోతతో భరించలేని పరిస్థితి ఉంటుంది. ఎండ తీవ్రతను తట్టుకోలేని వారందరూ ఇంట్లో ఏసీల ముందు, కూలర్ల ముందు కూర్చుని సేద తీరుతున్నారు.ఏసీలు వాడుతున్నారా? కరెంట్ బిల్ తక్కువ రావాలంటే చిట్కాలుఅయితే అస్తమానం ఏసీలు, కూలర్లు వాడడం వల్ల కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందనే ఇబ్బంది కూడా ఉంటుంది. అయినప్పటికీ తప్పని పరిస్థితుల్లో ఏసీల వాడకం కొనసాగుతుంది. అయితే ఎండల దెబ్బకు ఏసీ ఉపయోగించినప్పటికీ, చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే తక్కువ కరెంటు బిల్లు వచ్చే అవకాశం ఉంటుంది. ఇక ఏసీలు వాడుతున్నా తక్కువ కరెంట్ బిల్ రావాలంటే ఏం చెయ్యాలో తెలుసుకుందాం.



చలికాలం ఏసీని ఉపయె ాగించనివారు, చాలాకాలం తర్వాత ఎండాకాలం రాగానే ఏసీలను వినియోగంలోకి తెస్తున్నారు. అయితే ఏసీలను ఉపయోగించే ముందు ఒకసారి కచ్చితంగా వాటిని సర్వీసింగ్ చేయించాలి. మరీ 10 సంవత్సరాలు దాటిన పాత ఏసీలు వినియోగిస్తే కరెంటు బిల్లులు కూడా ఎక్కువ వచ్చే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఏసీ మెకానిక్ ల తో ఒకసారి ఏసీలను చెక్ చేయించి వారి సలహా మేరకు ఉపయోగించుకోవడం మంచిది.రూమ్ టెంపరేచర్ విషయంలో జాగ్రత్తపాత ఏసీలు బాగా కరెంట్ బిల్ వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో కరెంట్ వినియోగం తక్కువ ఉండే ఏసీలను కొనుగోలు చేసుకుంటే మంచిది. ఇక ఎండలో చల్లదనం కోసం చాలామంది రూమ్ టెంపరేచర్ 16 డిగ్రీల సెల్సియస్ వద్ద పెట్టుకుంటారు. అది ఏమాత్రం మంచిది కాదు. దీనివల్ల ఏసీ కంప్రెషర్ పనిచేయడానికి అదనంగా కరెంటు తీసుకుంటుంది. దీనివల్ల కరెంట్ బిల్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది.గది విషయంలో ఇలా చెయ్యండిఏసీ వినియోగించేవారు ఎప్పుడూ 24 డిగ్రీలు, 25 డిగ్రీల సెల్సియస్ వద్ద మాత్రమే పెట్టుకోవాలని సూచిస్తున్నారు. అంతేకాదు ఆటో మోడ్ ఉపయోగించినప్పుడు, గది చల్లబడగానే కంప్రెషర్ దానికదే ఆఫ్ అవుతుంది. అప్పుడే కరెంట్ బిల్ తక్కువగా వస్తుంది. కరెంట్ బిల్ తక్కువ రావాలంటే ఏసీ ఉన్న గది విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. అది సూర్యకాంతికి డైరెక్ట్ గా లేకుండా చూసుకోవాలి.
ఏసీ ఉన్న గదిలో షెల్ఫ్ లు ఓపెన్ గా లేకుండా, ఎక్కువ ఇనుప వస్తువులు లేకుండా చూసుకోవాలి. ఇక ఈ తరహా జాగ్రత్తలు తీసుకుంటే మనం ఏసీ ఉపయోగించినా పవర్ తక్కువగా తీసుకుంటుంది. గది త్వరగా చల్లబడుతుంది.

## నిజాంపేటలో అక్రమ షెడ్డుపై

# చర్యలు ఉండేనా..?

## అధికారులను మేనేజ్ చేశారని ప్రచారం.?




పీపుల్స్ న్యూస్
www.peoplesnews.in
02 Apr 2025 - Page 3

అక్రమ షెడ్డు...
అడ్డుకోని అధికారులు.!
అనుమతి లేకుండానే స్విమ్మింగ్ పూల్ !

లో భాగంగా ఐదారు గదులను ఇప్పటికే

అనువైన ప్రాంతం వీటన్నిం టినీ పెడచెవిని పెట్టిన సదరు నిర్మాణదారుడు తమకు రాజకీయ అండదండలు ఉన్నట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరం.

అక్రమ షెడ్ పై అధికారులు చర్యలు తీసుకునేనా..!?

నిజాంపేట్ జర్నలిస్టు కాలనీ సమీపంలో జరుగుతున్న స్విమ్మింగ్ పూల్ కు ఎలాంటి అనుమతులు లేవు. కానీ సదరు నిర్మాణదారుడు మాత్రం పెద్ద ఎత్తున షెడ్డును నిర్మించి అందులో గదులను నిర్మించడం సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమ షెడ్లపై ఉక్కు పాదము మోపాల్సిన అధికారులు మాత్రం తమకేం తెలియదన్నట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఇకనైనా నిజాంపేట మున్సిపాలిటీ అధికారులు ఆ

తెలంగాణ ప్రభుత్వము
నిజాంపేట్ నగర పాలక సంస్థ కార్యాలయము
వార్డు కార్యాలయము ప్రగతినగర్
OFFICE OF THE NIZAMPET MUNCIPAL CORPORATION
Pragathi Nagar Ward Office

కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 1 (పీపుల్స్ న్యూస్)
నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధి జర్నలిస్టు కాలనీలో ఓ భారీ అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతుంది. ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే షెడ్డును నిర్మాణం చేస్తున్నట్లు అధికారులకు స్పష్టత ఉన్నప్పటికీ వారు మాత్రం అక్రమ షెడ్డు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొంతమంది అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండానే అధికారులను నిర్మాణం చేసి, అనంతరం భారీ ఎత్తున అందులో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. బాధ్యత కలిగిన ప్రభుత్వ అధికారులుగా జర్నలిస్టు కాలనీ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ షెడ్డును తొలగించాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు.

నిజాంపేట పరిధిలోని జర్నలిస్టు కాలనీకి సమీపంలో ఓ నిర్మాణదారుడు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే భారీషెడ్ నిర్మాణం చేశాడు. అంతటితో ఆగకుండా స్విమ్మింగ్ పూల్ కు కూడా ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే భారీ ఈతకొలను ఏర్పాటు చేస్తున్నాడు. ఇందు ఏర్పాటు చేసి పనులు పూర్తిచేసే హడావిడిలో ఉన్నట్లు తెలుస్తుంది. అస లు స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు తీసుకోవలసిన అనుమ తులు, స్విమ్మింగ్ పూలుకు పరిధిలో జరుగుతున్న అక్రమ షెడ్ పై చర్యలు తీసుకుని ప్రభుత్వ అధికారులుగా మంచి పేరు తెచ్చుకోవాలని ప్రజల సూచిస్తున్నారు.

**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 2 (పీపుల్స్ న్యూస్)**
నిజాంపేట మున్సిపాలిటీ పరిధిలోని స్ప్రింగ్ వ్యాలీ ప్రాంతంలో ఓ భారీ అక్రమ షెడ్డు నిర్మాణం జరుగుతుంది. నిర్మాణదారుడు నిజాంపేట్ మున్సిపాలిటీ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే భారీ షెడ్ ను ఏర్పాటు చేశాడు. సదరు నిర్మాణదారుడు ఈ షెడ్డులో స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేశాడు. ప్రస్తుతం 70% పనులు పూర్తిచేసుకుని తుది మెరుగులకు సిద్ధమవుతుంది. అక్రమ షెడ్డు నిర్మాణం నిజాంపేట మున్సిపాలిటీ అధికారులకు తెలిసే జరుగుతుందనే ప్రచారం నడుస్తుంది. అందువలన మాత్రమే మున్సిపాలిటీ అధికారులు అక్కడ నిర్మాణం అవుతున్న అక్రమ షెడ్ పై చర్యలు తీసుకోలేకపోతున్నారని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు.

**స్విమ్మింగ్ పూల్ కు అభ్యంతరం!?**

నిజాంపేట్ స్ప్రింగ్ వ్యాలీ పక్కన ఏర్పాటు చేస్తున్న స్విమ్మింగ్ పూల్ పై చుట్టుపక్కల ప్రజలు అభ్యంతర వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రాంతంలో ఇలాంటివి ఏర్పాటు చేయద్దని బహిరంగంగానే తెలియజేస్తున్నారు. కానీ సదరు నిర్మాణదారుడు మాత్రం వాటన్నిటిని పట్టించుకోకుండా శరవేగంగా నిర్మాణం చేస్తున్నాడు. స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు వలన తమ ప్రాంతంలో కొత్త వ్యక్తులు సంచరించే అవకాశం ఉందని, అంతేకాకుండా వారందరూ వలన తమ కాలనీలలో ప్రజలు ఇబ్బందులు పడే అవకా




శం ఉందని స్థానిక ప్రజలు గుర్తు చేస్తున్నారు. మరోవైపు తమ నివాసాల వద్ద పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కమర్షియల్ దందా కోసమే గదా..?**

ఎలాంటి అనుమతులు లేకుండా డబ్బులు సంపాదించడం లక్ష్యంగా స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తుంది. నిజాంపేట మున్సిపాలిటీ నుండి ఎలాంటి అనుమతులు లేకపోగా , వాటర్ వర్క్స్ నుండి కూడా ఎలాంటి అనుమతులు తీసుకోలేదని ప్రచారం జరుగుతుంది. అలాంటప్పుడు మున్సిపాలిటీ అధికారులు వారికి ఎందుకు మద్దతుగా నిలుస్తున్నారు అన్నది ప్రశ్నగా మిగులుతుంది. కనీసం ప్రభుత్వానికైనా వారి వద్ద నుండి పన్నుల రూపంలో డబ్బులు వస్తాయనుకుంటే ఎట్టి పరిస్థితుల్లో రావనే విషయం అర్థం అవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపాలిటీ అధికారులు అక్రమ షెడ్ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బాధ్యత కలిగిన అధికారులైతే వారికి అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తిస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## రాజమండ్రి చిత్ర లేఖనంపై బాబు సంతకం

**అమరావతి,ఏప్రిల్ 2:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజముండ్రిలో ఏప్రిల్ 4 న జరగనున్న అమరావతి చిత్రకళ వీధి కార్యక్రమానికి తన మద్దతును ప్రకటిస్తూ, 'అమరావతి' అంశంపై రూపొందిన చిత్రలేఖనానికి తన కుంచెతో రంగులు వేశారు . ఆయన పాల్గొనడం రాష్ట్రంలో కళను ప్రోత్సహించేందుకు, సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించేందుకు ప్రభుత్వానికి కలిగి ఉన్న ప్రాధాన్యతను ప్రతిబింబించింది. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ, ఎన్డిఏ ప్రభుత్వం హయాంలో కళాకారులు మరియు సాంస్కృతిక వారసత్వం పరిరక్షించబడతాయి, ప్రోత్సహించబడతాయి, అలాగే గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లబడతాయి అని స్పష్టం చేశారు. అమరావతి చిత్రకళ వీధి వంటి వేదికల ద్వారా కళాకారుల ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయపడుతుందని హామీ ఇచ్చారు. అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ నాయకత్వం లో కృషి చేస్తున్న సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్విని అభినందించారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలలు, బడుగు పిల్లలకు వారి కళను ప్రదర్శించే అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని ప్రస్తావించడంతో పాటు-, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులకు ఆంధ్రప్రదేశ్‌కి ఆహ్వానం పలికారు.

## ఎమ్మెల్సీగా నాగబాబు ప్రమాణం

**అమరావతి,ఏప్రిల్ 2:** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు శాసన మండలి సభ్యునిగా బుధవారం శాసన మండలి చైర్మన్ శ్రీ మోషేన్ రాజు సమక్షంలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. గత మార్చి నెలలో జరిగిన శాసన సభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా పోటీకి దిగిన నాగబాబు శాసన మండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలకు అనుగుణంగా బుధవారం శాసన మండలిలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు.

## మూసీ పరిసరాల్లో నిర్మాణాలపై ఆంక్షలు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,ఏప్రిల్ 2:** మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అక్కడ అనేకులను ఖాళీ చేయించిన ప్రభుత్వం తాజాగా మూసీ పరిసరాల్లో నిర్మాణాల నియంత్రణకు చర్యలు చేపట్టింది. మూసీ పరిసరాల్లో ప్రణాళికా రహిత నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకుంది. ఇందుకోసం నలుగురు సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జేఎండీ, డీటీసీపీ, జీహెచ్ఎంసీ చీఫ్ ఎ÷-లానర్, హెచ్ఎండీఏ ప్లానింగ్ డైరెక్టర్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. మూసీకి 50 మీటర్ల వరకు బఫర్‌జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఉత్తర్వులు జారీ చేసింది. 50 నుంచి 100 మీటర్ల వరకు కొత్తగా ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని ఉత్తర్వుల్లో పేర్కొంది. మాస్టర్ ఎ÷-లాన్ ఖరారయ్యే వరకు, కమిటీ- క్లియర్ చేసేంత వరకు ఏవిధమైన కొత్త అనుమతులు ఇవ్వకూడదని ప్రభుత్వం ఆదేశించింది. మూసీకి 100 మీటర్ల వరకు ప్రభుత్వ పనులు చేపట్టాలన్నా ముందస్తు అనుమతి తప్పనిసరని స్పష్టం చేసింది.

## ఖాళీ జాగాలో చెట్లు పెరుగుతే అడవి అవుతుందా

### హెచ్‌సియూ భూముల్లో ఇంచు కూడా తీసుకోలే: జూపల్లి

**హైదరాబాద్,ఏప్రిల్ 2:** సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. హెచ్‌సీయూలో ఒక్క ఇంచు భూమి కూడా తీసుకోలేదని తేల్చి చెప్పారు. అయితే, ఒక ప్రైవేట్ కంపెనీకి భూమి పోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడిందని పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీకి 400 ఎకరాలు వెళ్తే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు ఇబ్బంది అనిపించలేదు అన్నారు. ఇక, హెచ్‌సీయూలో చెట్లు- పెరిగితే అడవి అయిపోతుందా అని ప్రశ్నించారు. ఇక, 20 సంవత్సరాల నుంచి పడావుగా ఉన్న భూమిలో చెట్లు- పెరుగుతాయి కదా అని మంత్రి జూపల్లి తెలిపారు. పులులు, జింకలను ఇబ్బంది పెడుతున్నారని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తపన పడుతున్నారు అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఇక్కడ భూమి తీసుకున్నందుకు మరో చోట భూమిని యూనివర్సిటీ-కి ఇచ్చారని తెలిపారు.

## జంతు సంరక్షణ సామాజిక బాధ్యత..

### డీఎస్‌పీసీఏ సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఏప్రిల్ 2:** జంతు సంరక్షణ అనేది సామాజిక బాధ్యత అని, జంతువులపై క్రూరత్వ నివారణ చట్టం అమలుకు పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ?కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన బుధవారం జంతువులపై క్రూరత్వ నివారణ జిల్లా సొసైటీ సర్వసభ్య సమావేశం వర్చువల్‌గా జరిగింది. తొలుత జిల్లా సొసైటీ-లో ప్రగతిశీల రైతులు ఎ.శ్రీపద్మ, వి.రవికుమార్‌ల సభ్యత్వానికి సమావేశం ఆమోదం తెలిపింది. అనంతరం జిల్లా పరిధిలో జంతు సంరక్షణకు తీసుకుంటు-న్న చర్యలు, వేసవి కార్యాచరణ, వీధి కుక్కలు- జనన నియంత్రణ కార్యక్రమం అమలు, యాంటీ- ర్యాబిస్ వ్యాక్సినేషన్ తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జంతువులపై క్రూరత్వ నివారణ జిల్లా సొసైటీ- సభ్యుల సమష్టి కృషితో జంతువులపై క్రూరత్వ నివారణ చట్టం పటిష్ట అమలుకు కృషిచేయడం జరుగుతోందన్నారు.


విజయవాడ నుంచి 10-15 కి.మీ.లోపు జిల్లా ఎస్‌పీసీఏ యానిమల్ షెల్టర్ (గోశా) ఏర్పాటు-కు ఎకరా స్థలాన్ని గుర్తించాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు- తెలిపారు. వేసవి నేపథ్యంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహాయంతో అన్ని ఆవాసాల్లోనూ నీటి తొట్టెల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు- తెలిపారు. ఇప్పటికే ఉన్నవాటికి ఏవైనా మరమ్మతులు అవసరమైతే యుద్ధప్రాతిపదికన చేసి, వినియోగంలోకి తీసుకురావాలని పంచాయతీరాజ్, డ్వామా, పశు సంవర్థక శాఖల అధికారులను ఆదేశించారు. భారత జంతు సంక్షేమ బోర్డు (ఏడబ్ల్యూబీఐ) మార్గదర్శకాలు, యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్-2023 ప్రకారం జిల్లాలో వీధి కుక్కల సంతాన నియంత్రణ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు తెలిపారు. నెలకు సగటు-న 1,100 ఏబీసీ శస్త్రచికిత్సలు జరుగుతున్నాయన్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 211 కెన్నెళ్లు అందుబాటు-లో ఉన్నాయని, మరో 100 కెన్నెళ్ల నిర్మాణం పూర్తయి వినియోగానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

# మహదేవపురంలో అక్రమ నిర్మాణం.!

## అనుమతి G+2 నిర్మాణం G+3.
## ప్లాట్ నెంబర్ 39 అక్రమ నిర్మాణం పైచర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు.



**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 2 (పీపుల్స్ న్యూస్)** గాజులరామారం సర్కిల్ 26 పరిధిలోని




చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. సదరునిర్మాణ దారుడు అనుమతికి మించి అక్రమ నిర్మాణం చేస్తూ... రోడ్డుపైనే ఇసుక, ఇటుక ఇతర భవన నిర్మాణ సామాగ్రిని వేసి రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారని ప్రజలు మండి పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




మహదేవపు రంలో ఓ నిర్మాణదారుడు టౌన్ ప్లానింగ్ విభాగం కళ్లుగప్పి అక్రమ నిర్మాణం చేస్తున్నాడు.సదరునిర్మాణదారుడు మాత్రం తన నిర్మాణానికి వచ్చిన సమస్య ఏమి లేదంటూ బహిరంగ చెప్పుకుంటున్నాడు. ఒకవైపు అధికారులు మా త్రం రెండు అంతస్తులు నిర్మాణానికి అనుమతులు ఇవ్వ గా... ఆయన మాత్రం అదనంగా మరో అంతస్థును నిర్మా ణం చేసే ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

**అక్రమ నిర్మాణం పై చర్యలు ఉండాల్సిందే..!?**

గాజులరామారం పరిధి మహాదేవపురంలో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై తప్పనిసరిగా



OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION — TG-bPASS

TG-bPASS - BUILDING PERMIT ORDER

To,

Sri. BUSSA ASHOK KUMAR
S/o BUSSA SANGAIAH
R/o H.No.4-32-1170/2/62, PLOT NO.62,
SAI NAGAR, ALLWYN COLONY PHASE-2,
KUKATPALLY-500072

| | |
|---|---|
| Application No / Permit No | 456367/GHMC/20098/2024 |
| Permit No. | 456367/10298/GHMC/2024 |
| Date | 29-11-2024 |

Sir/Madam,

Sub: Greater Hyderabad Municipal Corporation - Construction of Individual Residential Building consisting of Stilt for Parking + 2 Upper Floor to an extent of 83.61 Sq.Meters (100.0 Sq.Yds)situated at Plot No: 39(NORTHERN PART), Street/Road: BLOCK-3, Locality: MAHADEVAPURAM RESIDENTIAL PROJECT PHASE-3,, Survey No: 309,310.311,312,313,314,315,316 & 318, Gajularamaram(V), Gajularamaram Circle 26, Kukatpally Zone, Quthbullapur(M), GHMC, Medchal - Malkajgiri(Dist) - Building Permission-Instant Approval issued - Reg

Ref:
1. Your Application dated: 29-11-2024
2. G.O.Ms.No.168, MA&UD, dt.07-04-2012 and its time to time amendments.

Your application for individual Residential building permission submitted in the reference cited has been sanctioned based on the Self Certification given by you as detailed below and subject to conditions mentioned therein:

| | | | | |
|---|---|---|---|---|
| A | APPLICANT DETAILS | | | |
| 1 | Name | Sri BUSSA ASHOK KUMAR | | |
| B | SITE DETAILS | | | |
| 1 | Survey No | 309,310.311,312,313,314,315,316 & 318 | Plot No | 39(NORTHERN PART) |
| 2 | Approved LRS | LRS/01867/TP-15/NZ/GHMC/08 DT:16/09/2008 | | |
| 3 | Street/Road | BLOCK-3 | Locality | MAHADEVAPURAM RESIDENTIAL PROJECT PHASE-3, |
| 4 | Village Name | Gajularamaram | | |

# యాప్రాల్ లో బాక్స్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన



**మేడ్చల్, ఏప్రిల్ 02 , (పీపుల్స్ న్యూస్) :** నేరేడ్మెట్ డివిజన్ యాప్రాల్ ఎంప్లాయిస్ కాలనీ లో బాక్స్ డ్రైనేజ్ పనులకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి శేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచు కొని ముంపు ఉన్న ప్రాంతాల్లో ముంపు నివారణకు జీహెచ్ఎంసీ డ్రైన్ బాక్స్ నిర్మాణాలు చేపడుతుందన్నారు. నేరేడ్మెట్ డివిజన్‌లోని ఎంప్లాయిస్ కాలనీ నుంచి సాయికృష్ణ ఎన్క్లేవ్‌కి 2 ఏళ్ల క్రితం పెట్టిన బాక్స్ డ్రైన్ పనులకు అనుమతి రావడంతో, 6.2 కోట్లు ఎస్డీపీ కింద ఇవ్వాలన్నారు. గతంలో ఎస్ఎస్డీపీ కింద 40 కోట్లతో యాప్రాల్‌లో పనులు పూర్తి చేసి యాప్రాల్‌కి వర్షాకాలంలో 20 సంవత్సరాల నుంచి పెద్ద సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ పనులు కుడా పూర్తి అయిపోతే ఇక్కడ కాలనీ వాళ్ళకి కూడా వర్ష కాలం ఎలాంటి ఇబ్బంది ఉండదు అని కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కాలనీ సభ్యులు , పార్టీ సభ్యులు హాజరయ్యారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సహకరించండి

## పెట్టుబడులతో ముందుకు వస్తే అభివృద్ధి సాధ్యం
## నూతన ఆవిష్కరణలకు ఎపి హబ్ కావాలి
## పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో భేటీలో చంద్రబాబు

**అమరావతి,ఏప్రిల్ 2:** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'ని తీర్చిదిద్దేందుకు... 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. భారతీయులు దేశవిదేశాల్లో ఎంటప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నారని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ-దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ- హబ్ చేసినట్టు-గానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే 'వన్ ఫ్యామిలీ - వన్ ఐటీ- ప్రొఫెషనల్' అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు. గతంలో తమ ప్రభుత్వం పీ3 కార్యక్రమాన్ని చేపట్టిందని దాంతో కొన్ని కుటు-ంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని... ఈసారి జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు- ముఖ్యమంత్రి చెప్పారు. సమాజంలో ఉన్నత వర్గాలు, అట్టడుగున ఉన్న పేదలకు అండగా నిలవడమేనని అన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి వారు ఇతరుల సహాయంతోనే పైకి వచ్చారని ముఖ్యమంత్రి వివరించారు. మీరందరూ కూడా సమాజంలో సమానతల కోసం, పేదరిక నిర్మూలనకు కదిలిరావాలని, అందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. 'వన్ ఫ్యామిలి-వన్ ఎంటప్రెన్యూర్', జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాలు ఎంతో ఉన్నతమైనవని... ముఖ్యమంత్రి ఆశయంపై సమావేశానికి హాజరైన పలువురు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వచ్చే ఏడాది కల్లా అమరావతిలో బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు- చేసి ఫస్ట్ బ్యాచ్ అడ్మిషన్లు చేపడతామని బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ వి.రామగోపాలరావు, అలాగే అమరావతి క్వాంటమ్ వ్యాలీలో కూడా తాము భాగస్వామి కావాలనుకుంటు-న్నామని చెప్పారు. విశాఖపట్నంలో జీఎంఆర్ ఐటీ- ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జీఎంఆర్ సంస్థల అధినేత జీఎంఆర్ అన్నారు.

## మీ కష్టాలను కళ్లారా చూశా..

### ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం నారా లోకేష్



**ప్రకాశం జిల్లా :**ఉమ్మడి ప్రకాశం జిల్లాలకు గత వైసీపీ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు మంత్రి నారా లోకేష్. ఉన్న పరిశ్రమలను కూడా తమిరికొట్టిన చరిత్ర వారిదని ఆరోపించారు. జగన్ పాలనలో ఒక్క కొత్త కంపెనీ అయినా వచ్చిందా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రూ. 8 లక్ష కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు.ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం దివాకరపల్లి సమీపంలో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ (సీబీజీ)కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ గత వైసీపీ పాలనపై విరుచుకుపడ్డారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటేనే ప్రేమ, పౌరుషానికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, తెలుగుదేశం పార్టీకి ఈ జిల్లా ప్రజలు ఎంతో గౌరవం ఇస్తారని పేర్కొన్నారు. 2019లో ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ ఈ జిల్లా నుంచి నలుగురు టీడీపీ ఎమ్మెల్యేలను గెలిపించారని గుర్తు చేశారు. అంతేకాదు, 2024 ఎన్నికల్లో ఏకంగా పది స్థానాల్లో విజయాన్ని అందించిన జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు.'యువగళం' పాదయాత్ర సమయంలో ప్రజల కష్టాలను స్వయంగా చూశానని లోకేష్ పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలన రాష్ట్రాన్ని ఎంతగా వెనక్కి నెట్టిందో ప్రత్యక్షంగా అనుభవించానని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధివైపు దూసుకెళ్తోందన్నారు. ప్రైవేటు సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాల్లో భాగంగానే రాష్ట్రంలో బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని లోకేష్ అన్నారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు.ప్రకాశం జిల్లాలో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న ఈ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ ఒక కీలకమైన ముందడుగు కానుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. బయో ఫ్యూయల్ ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడానికి ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుంది. ఈ ప్రాజెక్టు కోసం రిలయన్స్ సంస్థ ఏకంగా రూ.65 వేల కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 500 సీబీజీ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా దాదాపు 2.5 లక్షల మందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ ప్లాంట్ల ద్వారా వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి పర్యావరణ అనుకూలమైన హరిత విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చని పేర్కొన్నారు.

## మద్యం అమ్మకాల పై అనూహ్య నిర్ణయం

**అమరావతి:**మద్యం అమ్మకాలు.. ఆదాయం పెంచుకునేందుకు ఎక్సైజ్ అధికారులు వరుస నిర్ణయాలు తీసు కొంటున్నారు. ఇప్పటికే ఏపీలో కొత్త మద్యం పాలసీ అమలు చేస్తున్నారు. తెలంగాణలో మద్యం ధరల పెంపు పైన ప్రభుత్వం నుంచి నిర్ణయం వెలువడ లేదు. ఇదే సమయంలో బార్ల విషయం లో రెండు రాష్ట్రాల ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. బడ్జెట్ ప్రతిపాదనలకు అనుగుణంగా ఆదాయం సమకూర్చుకునేందుకు ఆ శాఖ కసరత్తు మొదలు పెట్టింది.తాజా నిర్ణయంతోఏపీలో ఎక్సైజ్ శాఖ తాజాగా రాష్ట్రంలో 44 బార్లకు ఈ-వేలం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రంలో లైసెన్సు ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బిడ్ అమౌంట్ చెల్లిం చని బార్లను ఈ-వేలం ద్వారా ఔత్సాహికులకు కేటాయించేందుకు మద్యనిషేధ, అబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 44 బార్లను ఈ-వేలం, ఆన్ లైన్ లాటరీ పద్ధ తిలో కేటాయిస్తారు. బార్ల లైసెన్సులు తీసుకునేందుకు ఆసక్తి గల వారు ఏప్రిల్ 1 నుంచి ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 7తో ఈ ప్రక్రియ ముగుస్తుంది, అదే విధం గా.. అభ్యర్థులు తిరిగి చెల్లించని దరఖాస్తు రుసుమును ఏప్రిల్ 8లోగా



చెల్లించాల్సి ఉంటుంది.50వేల జనాభా ఉంటే రూ.5 లక్షలు, 50వేలు- 5 లక్షల జనాభా వరకు రూ.7. 5లక్షలు, 5 లక్షలకు పైగా జనాభా ఉంటే రూ.10లక్షలుగా దరఖాస్తు రుసుములు నిర్ణయించారు. ఆన్లైన్ ప్రక్రియ ద్వారా అధిక మొత్తంలో పాడుకున్న అభ్యర్థికి ఏప్రిల్ 9న బార్ కేటాయిస్తారు. ప్రాంతాల వారీగా బార్ల వివరాలు, ఆఫ్ సెట్ ధరలు, గెజిట్ నోటిఫికేషన్ వివరాలు ఎక్సైజ్ శాఖ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచారు. ఇటు తెలంగాణలోనూ డిఫంక్ట్(నాన్ రెన్యూడ్) అయిన 40 బార్లను పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీ పరిధిలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండటం వల్ల ఆ ప్రాంతంలో మినహా రాష్ట్రంలోని మిగిలిన చోట్ల 25 బార్ల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయడానికి ఆసక్తిగల వ్యక్తుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది.

## మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్..

## జర్నీ గురించి నో టెన్షన్



**హైదరాబాద్ :**హైదరాబాద్ లాంటి మహానగరాల్లో ప్రయాణికుల రాకపోకలు భారీగా ఉంటాయి. 24 గంటలు పాటు మేల్కొని ఉండే ఇలాంటి సిటీల్లో రాత్రిపూట కనీసం 12 గంటల వరకైనా ప్రయాణ సేవలు అందుబాటులో ఉండాలని చాలా మంది కోరుకుంటున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో.కొత్త టైమింగ్స్ ఇవే..మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత కేసులో సుప్రీంకోర్టు సంచలనం



**న్యూఢిల్లీ :**తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కేసులో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వ్యవహరిస్తున్న తీరుపై అసహనం వ్యక్తం చేసింది. బుధవారం జరిగిన విచారణలో స్పీకర్ తరపున వాద నలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, కోర్టులు స్పీకర్‌కు గడువు విధించడం సరికాదని వాదించారు. దీనికి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంటే కోర్టులు చూస్తూ ఉండాలా? గతంలో కోర్టు ధిక్కరణ కేసులో స్పీకర్‌ను కోర్టుకు పిలిచామన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది.తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంపై బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని వారు కోరారు. అయితే ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినా స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పిటిషనర్లు మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.విచారణ సందర్భంగా ముకుల్ రోహత్గీ మాట్లాడుతూ స్పీకర్‌కు రాజ్యాంగం ప్రత్యేక అధికారాలు కల్పించిందని, ఆయన నిర్ణయం తీసుకున్న తర్వాతే న్యాయ సమీక్షకు అవకాశం ఉంటుందని వాదించారు. హైకోర్టు సింగిల్ బెంచ్ స్పీకర్‌కు గడువు విధించడం సరికాదని, డివిజన్ బెంచ్ తీర్పు సరైనదని ఆయన అన్నారు. ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయకూడదని ఆయన పేర్కొన్నారు.ఈ వాదనలపై జస్టిస్ గవాయ్ తీవ్రంగా స్పందించారు. హైకోర్టు జోక్యం చేసుకోవద్దా అని ప్రశ్నించారు. రాజ్యాంగ పరిరక్షకులుగా న్యాయస్థానాలు వ్యవహరిస్తాయని, ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంటే సుప్రీంకోర్టు కూడా చేతులు కట్టుకుని చూస్తుండాలా అని నిలదీశారు. నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోతే కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా అని ప్రశ్నించిన జస్టిస్ గవాయ్ గతంలో కోర్టు ధిక్కరణ కేసులో స్పీకర్‌ను కోర్టుకు పిలిచామన్న విషయాన్ని గుర్తు చేశారు. సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా? అని ఆయన ప్రశ్నించారు.అయితే ఆ ఘటన ప్రత్యేకమైనదని రోహత్గీ బదులిచ్చారు. సుప్రీంకోర్టుకు న్యాయ సమీక్ష చేసే అధికారం ఉందని, ఫిరాయింపులపై పిటిషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించలేరని ఆయన వాదించారు. ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన వారంలోనే పిటిషన్ వేశారని, కనీసం ఆలోచించే అవకాశం కూడా ఇవ్వకుండా పిటిషన్లు దాఖలు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు.స్పీకర్ తన విధులు నిర్వర్తిస్తున్నారని రోహత్గీ కోర్టుకు తెలిపారు. పిటిషనర్లు 2024 మార్చి 18న ఫిర్యాదు చేయగా, స్పీకర్ 2025 జనవరి 16న 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారని ఆయన గుర్తు చేశారు.అసెంబ్లీ కార్యదర్శి తరఫున వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సమయం కోరడంతో తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.కాగా, గత విచారణలోనూ సుప్రీంకోర్టు స్పీకర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఫిరాయింపులను నిరోధించేందుకే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ఉందని, నిర్ణయం తీసుకోకపోతే ఆ షెడ్యూల్‌ను అపహాస్యం చేయడమేనని వ్యాఖ్యానించింది. దీంతో ఈ కేసులో సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు వెలువరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# ఇదేం విడ్డూరం జీతం రూ. 15 వేలు.. ట్యాక్స్ రూ. 34 కోట్లు



**ఆగ్రా :**ఆగ్రాకు చెందిన ఒక సాధారణ పారిశుద్ధ్య కార్మికుడు ఎదుర్కొన్న ఊహించని సంఘటన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నెలకు కేవలం రూ. 15 వేలు సంపాదించే కరణ్ కుమార్ అనే వ్యక్తికి ఆదాయపు పన్ను శాఖ ఏకంగా రూ. 34 కోట్ల పన్ను నోటీసు జారీ చేయడం నిజంగా దిగ్భ్రాంతి కలిగిస్తోంది. తన వార్షిక ఆదాయానికి దాదాపు 22 వేల రెట్లు ఎక్కువ మొత్తంలో పన్ను చెల్లించాలంటూ వచ్చిన నోటీసు చూసి కరణ్ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. వెంటనే స్పందించిన అతను.. ఇది తన పొరపాటు కాదని, ఎవరో తన పాన్ కార్డును దుర్వినియోగం చేశారని ఆందోళన వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ ఘటన ఒక్క కరణ్‌కు మాత్రమే పరిమితం కాలేదు. ఇటీవల అలీగఢ్‌లో ఒక జ్యూస్ వ్యాపారికి కూడా ఇదే తరహాలో రూ. 7.5 కోట్ల పన్ను నోటీసు అందింది. ఈ రెండు ఘటనలను పరిశీలిస్తే, ఒక సాధారణ పోలిక కనిపిస్తోంది. ఇద్దరూ కూడా ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందినవారు కావడం, వారికి ఊహించని స్థాయిలో భారీ పన్ను నోటీసులు రావడం గమనార్హం. దీనిని బట్టి చూస్తే, ఎవరో కావాలనే వీరి పాన్ కార్డులను అక్రమంగా ఉపయోగించి పెద్ద మొత్తంలో ఆర్థిక లావాదేవీలు నిర్వహించి ఉండవచ్చని అనుమానించాల్సి వస్తోంది.పాన్ కార్డు అనేది ఒక ముఖ్యమైన ఆర్థిక గుర్తింపు పత్రం. దీనిని ఉపయోగించి బ్యాంక్ ఖాతాలు తెరవడం, ఆర్థిక లావాదేవీలు జరపడం వంటి పనులు చేయవచ్చు. అయితే, కొందరు మోసగాళ్లు ఇతరుల పాన్ కార్డులను సంపాదించి, వాటి ద్వారా నకిలీ లావాదేవీలు నిర్వహిస్తూ పన్ను ఎగవేతకు పాల్పడుతున్నారు. అమాయక ప్రజల పాన్ కార్డులను ఉపయోగించి పెద్ద మొత్తంలో వ్యాపారాలు చేసి, ఆపై పన్ను చెల్లించకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఫలితంగా, అసలు బాధితులు ఊహించని విధంగా పన్ను నోటీసులు అందుకొని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ తరహా ఘటనలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఆదాయపు పన్ను శాఖ ఇంత పెద్ద మొత్తంలో నోటీసులు జారీ చేసే ముందు కనీస విచారణ కూడా చేయడం లేదా? ఒక వ్యక్తి యొక్క ఆదాయం, అతని ఆర్థిక లావాదేవీలకు మధ్య ఇంత పెద్ద వ్యత్యాసం ఉన్నప్పటికీ, అధికారులు ఎలా గుర్తించలేకపోతున్నారు? ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఆదాయపు పన్ను శాఖ తమ వ్యవస్థలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా, అనుమానాస్పద లావాదేవీలను గుర్తించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి.మరోవైపు, సామాన్య ప్రజలు కూడా తమ వ్యక్తిగత వివరాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా, పాన్ కార్డు వంటి ముఖ్యమైన పత్రాలను ఎవరికీ ఇవ్వకూడదు. ఒకవేళ ఎవరైనా అనుమానాస్పదంగా మీ వివరాలు అడిగినా లేదా మీ పాన్ కార్డును దుర్వినియోగం చేస్తున్నట్లు అనిపించినా వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి.కరణ్ కుమార్ , అలీగఢ్‌లోని జ్యూస్ వ్యాపారి ఎదుర్కొన్న ఈ సమస్యలు కేవలం వ్యక్తిగతమైనవి మాత్రమే కాదు. ఇది వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపుతోంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది.. ఆదాయపు పన్ను శాఖది. తక్షణమే ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిని గుర్తించి శిక్షించాలి. అంతేకాకుండా, భవిష్యత్తులో ఇలాంటి మోసాలు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. అప్పుడే కరణ్ కుమార్ లాంటి సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుంది.. కాకుండా ఉంటుంది.

# హెచ్-1బి లాటరీ.. అస్సలు డిమాండ్ లేదే

**అమెరికా:**అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రావడం.. కఠినమైన వలస విధానాలు.. ఇమ్మిగ్రేషన్ పాలసీలో విదేశీయులను ఎవరినీ అనుమతించకపోవడం వంటి కారణాలతో ఈసారి హెచ్-1బి లాటరీ రిజిస్ట్రేషన్లలో తగ్గుదల కనిపించింది. ట్రంప్ కఠిన విధానాలతో కొత్తగా అమెరికాకు రావడానికి.. నైపుణ్యాలున్నా కూడా పెట్టుకోవడానికి అటు కంపెనీలు ఆసక్తి చూపించడం లేదు.. ఇటు ఉద్యోగులు అమెరికాలో పనిచేయడానికి ఆసక్తి చూపించడం లేదు. దీంతో హెచ్-1బి లాటరీ రిజిస్ట్రేషన్లలో ఊహించని ట్విస్ట్ నెలకొంది.

అమెరికాలోని యజమానులు ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన విదేశీ కార్మికులను, ముఖ్యంగా సాంకేతికత, వైద్య సంరక్షణ , విద్య రంగాలలో నియమించుకోవడానికి వీలు కల్పించే హెచ్-1బి వీసా కార్యక్రమం చాలా ముఖ్యమైనది. ఇంతకుముందు వరకూ దీనికి అధిక డిమాండ్ కారణంగా ప్రతి సంవత్సరం యునైటెడ్ స్టేట్స్ సిటిజెన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ దరఖాస్తుదారులను ఎంపిక చేయడానికి లాటరీని నిర్వహిస్తుంది.2026 ఆర్థిక సంవత్సరం కోసం హెచ్-1బి రిజిస్ట్రేషన్లు స్వల్పంగా తగ్గి 442,000కు చేరుకున్నాయి, ఇది 2024 ఆర్థిక సంవత్సరంతో సమానంగా ఉంది. అయితే గత కొన్నేళ్లుగా చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2024లో 758,994గా ఉన్న ఈ సంఖ్య 2025లో 470,342కు పడిపోయింది. ఇది 38.6% తగ్గుదల కావడం గమనార్హం..

ఇప్పుడు లబ్ధిదారుల-ఆధారిత వ్యవస్థను ఉపయోగిస్తోంది. ప్రతి దరఖాస్తుదారుడు లాటరీలో ఒక్కసారి మాత్రమే పాల్గొనేలా చూస్తోంది. తద్వారా ప్రక్రియ మరింత న్యాయంగా జరుగుతోంది. ఈ మార్పు ఎంపిక రేటును 30% నుండి 40%కి పెంచింది.




మరో ముఖ్యమైన మార్పు ఏమిటంటే.. హెచ్-1బి రిజిస్ట్రేషన్ రుసుములో భారీ పెరుగుదల... పరిపాలనా ఖర్చులను భరించడానికి.. అనవసరమైన దరఖాస్తులను తొలగించడానిక10 నుండి 215కి రుసుమును పెంచారు. ఎంపిక చేయబడిన అభ్యర్థులను కలిగి ఉన్న యజమానులు ఏప్రిల్ 1, 2025 నుండి ప్రారంభించి 90 రోజుల వ్యవధిలో పిటిషన్‌లను దాఖలు చేయాలి.

హెచ్-1బి పిటిషన్ల తిరస్కరణ రేట్లు సంవత్సరాలుగా మారుతూ వచ్చాయి. 2018లో కఠినమైన ఇమ్మిగ్రేషన్ విధానాల కారణంగా తిరస్కరణలు బాగా పెరిగాయి. అయితే 2024 నాటికి ముఖ్యంగా అనుభవజ్ఞులైన న్యాయ బృందాలను కలిగి ఉన్న పెద్ద కంపెనీలకు తిరస్కరణ రేట్లు గణనీయంగా తగ్గాయి.సాంకేతిక , శాస్త్ర రంగాలతో పాటు విద్య , వైద్య సంరక్షణ రంగాలు హెచ్-1బి ఆమోదాలలో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. నైపుణ్యం కలిగిన నిపుణులను నియమించడంలో ఈ వీసా యొక్క ప్రాముఖ్యతను ఇది తెలియజేస్తుంది.

# కబ్జా కోరల్లో సర్వే నంబర్ 342.?

## వారు కాలు మోపితే ప్రభుత్వ స్థలం కతమే .?







**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 2 ( పీపుల్స్ న్యూస్)** ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తే డబ్బులు ఎప్పుడు సంపాదిస్తామనుకున్నారేమోగాని, కొందరు ఉన్నఫళంగా డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో భూ కబ్జాలకు పాల్పడుతూ రాత్రికి రాత్రే లక్షలు సంపాదిస్తున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. గాజులరామారం పరిధిలోని సర్వే నెంబర్ 342 లో ఇదే జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. కొందరు పెద్దమనుషుల కబంధహస్తాలలో 342 సర్వేనెంబర్ చిక్కుకుందని విమర్శలు వినిపిస్తున్నాయి.

### సొమ్మొకరిది... సోకొకరిది..!?

ప్రభుత్వ భూములను భావితరాలకు అందచేయాల్సిన బాధ్యత అధికారులపై, ప్రజలపై కూడా ఉంది. అయితే కొందరు స్వార్ధపరులు, అక్రమ సంపాదనకు అలవాటు పడిన వ్యక్తులు ప్రభుత్వ ఆస్తులను చరబట్టి వాటిని పేదలకు విక్రయించడం షరా మామూలుగా జరుగుతోంది. ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేసి కోట్లుకు పడగలెత్తుతూ విలాసవంతమైన జీవితాలు అనుభవిస్తున్నారు. దీనిపై రెవెన్యూ అధికారుల హస్తమేమైనా ఉందా అన్నది మరి కొన్ని రోజుల కైనా బయటపడకుండా ఉంటుందా అని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

### కబ్జారాయుల కథ ఏంటి..?

దేవేందర్ నగర్ 342 సర్వే నంబర్ లో కబ్జారాయుళ్ళ పాదాలు పడటంతో వారి చేతుల్లో సర్వే నెంబరు 342 బందీ అయింది. వారి చేతుల్లో బందీ అయిన ప్రభుత్వ స్థలానికి మోక్షం ఎప్పుడు లభిస్తుందోనని ప్రజల్లో ఆందోళన ఉంది. ఇక కబ్జారాయుళ్లు మాత్రం తమను ఎదిరించే వారు ఎవరూ లేరన్నట్లు వ్యవహరించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ స్థలాలను పప్పు బెల్లం లా విక్రయానికి పెట్టడం అధికారులకు తెలిసి కూడా ఎందుకు మౌనం వహిస్తున్నారన్నది ప్రశ్నగా మిగులుతుంది. అసలు కబ్జారాయుళ్లు ఎవరు..? వారిని గుర్తించాల్సిన బాధ్యత ఎవరిది. ? వారిపై చర్యలు తీసుకోవాల్సినది ఎవరికి ఉన్నది..? అనే ప్రశ్నలను ప్రజలు సంధిస్తున్నారు. ఇక దీనికి సమాధానం మాత్రం రెవెన్యూ అధికారులు, కొంతమంది పెద్ద మనుషులు మాత్రమే చెప్పగలుగుతారని ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

# కాంగ్రెస్ తీరుమార్చుకోవాలి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పయనం అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా ఎపిలో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అక్కడ ఎవరు వచ్చినా ఆ పార్టీ బతికి బట్టకట్టడం కష్టం. గత ఎన్నికలకు ముందు షర్మిల పగ్గాలు చేపట్టినా పెద్దగా లాభం లేకుండా పోయింది. చివరకు ఆమె కూడా గెలవలేదు. వైఎస్ వారసత్వాన్ని అందిపుచ్చుకోవడంలో జగన్ సఫలమైనా..పాలనలో విఫలం అయ్యారు. స్వార్థపూరిత రాజకీయాలు జగన్ పతనాన్ని శాసించాయి. ఇప్పుడు షర్మిల పోరాటం వల్ల జగన్‌కు నష్టం జరగిందే తప్ప కాంగ్రెస్‌కు లబ్ది చేకూరలేదు. తెలంగాణలో బిజెపికి దక్కాల్సిన అధికారం అనూహ్యంగా కాంగ్రెస్‌కు దక్కింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక చేస్తున్న కార్యక్రమాలు కొంతమేరే ఫలితం ఇచ్చినా, సమర్థ నేతగా రుజువు చేసుకోలేక పోతున్నారు. బహునాయకత్వం, ప్రతిదానికీ హైకామండ్ ముందు మోకరిల్లాల్సి రావడం వంటి కారణాల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో పలచనవుతోంది. మంత్రులతంతా ఎవరికివారు యమునా తీరే అన్నట్లుగా ఉంటున్నారు. తమ శాఖల పరిధిలోని కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయలేక పోతున్నారు. దేవాయదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు ఈ రెండు శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదు. అడవుల పెంపకం లేదు. కోతులు గ్రామాలను పట్టిపీడిస్తున్నా పట్టించుకోవడం లేదు. దేవాలయ భూముల చెరను విడిపించలేకపోతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలకే పరిమితం అయ్యారు. ఎక్కడా రోడ్ల అభివృద్ధి జరగడం లేదు. రాజధాని హైదరాబాద్ అంతర్గత రోడ్లు ఏడాది దాటినా అభివృద్ధిక నోచలేదు. గ్రామాల్లో నిధులు విడుదల కాకపోవడంతో పనులు పడకేశాయి. ఇలా ఒక్కోమంత్రి తీరు ఒక్కోలా ఉంది. శాఖల్లో పనులు సక్రమంగా సాగడం లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ప్రజలను పట్టించుకోదు.. ప్రతిపక్షంలో ఉంటే విపక్షంగా గట్టి పాత్ర నిర్వహించదు. అధికారం కోసం వెంపర్లాడడం తప్ప అణగిమణిగి ఉండాలన్న ఆకాంక్ష కానరాదు. పార్టీని బలోపేతం చేయడం కోసం ఎవరూ పాటుపడరు. పాటుపడేందుకు ఎవరైనా ముందుకు వస్తే కాళ్లు లాగేస్తుంటారు. అధికారం వస్తే పదవుల కోసం పాకులాడుతారు. అధికారం లేకుంటే కీచులాటతో పార్టీని భ్రష్టు పట్టిస్తుంటారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఒకరిపై ఒకరికి విశ్వాసం ఉండదు. నాయకత్వాన్ని సహించే లక్షణం లేదు. నాయకుడు ఎవరైనా కాళ్ళల్లో కట్టెలు పెట్టడం అలవాటు. అలా పార్టీకిచేటు జరుగుతున్నా పట్టించుకోరు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఇదే ధోరణి కనిపిస్తోంది. బిఆర్ఎస్, బిజెపిలు చేస్తున్న విమర్శలను సమర్థంగా తిప్పికొట్టలేక పోతున్నారు. హైదరాబాద్ భూముల విషయంలో వీరి వాదన పేలవంగా ఉంది. నిజానికి భూమిని కోర్టులో పోరాడి దక్కించుకుంటే దానిని రక్షించాలి తప్ప ఆమ్మరాదు. సన్నబియ్య, పెన్షన్ల పేరుతో దుబారా చేసే బదులు దుబారాకు కళ్లెం వేయాలి.ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే అధికార కూటమిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది నిజంగా ఆత్మహత్య సదృశ్యమే. ఇలా జాతీయ స్థాయిలోనూ కనిపిస్తాయి. అధికారంలో ఉంటే కళ్లు నెత్తికెక్కుతాయి. పార్టీలో ఎవరైనా పెత్తనం చెలాయిస్తారని భావిస్తే అలాంటి వారిని అసలు చేరకుండా అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. పార్టీపరంగా రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉంటారే తప్ప పరిష్కారనికి ముందుకు రారు. జాతీయస్థాయిలో అయినా.. రాష్ట్రస్థాయిలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులు కూడా ఇందుకు భిన్నం కాదు. రేవంత సిఎంగా ముందుకు నడుస్తున్న వేళ..పటిష్ట నిర్ణయాలపై చర్చించడం లేదు. సమస్యలను చర్చించి పరిష్కరించే చర్యలు కానరావడం లేదు. ఉమ్మడిగా పినచేయడం లేదు. కేవలం రేవంత్ మాత్రమే అందరినీ కలుపుకుని పోయేలా ఉంటున్నారు. పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పెద్దగా పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నాలు చేయడం లేదు. పార్టీ పరువు పోయినా, ఉన్న వారు బయటకు పోతున్నా.. ఉన్నవారు మాత్రం బింకాన్ని వదలకుండా తమకోసం పోరాడుతారు. తెలంగాణలోని పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా ఈ జాడ్యం పట్టుకుంది. పార్టీలో వ్యతిరేకంగా పనిచేయడం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌సగా పరిగణించి..రేవంత్ రెడ్డికి పూర్తి అధికారం ఇచ్చి నడిపించడం లేదు. ఎందుకంటే రాజకీయాలు చేయడం అక్కడే మొదల వుతోంది. అధిష్టానం కర్నాటక, తెలంగాణలను పిండేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ భూముల అమ్మకం వెనకా ఒత్తిళ్లు ఉన్నాయని అంటున్నారు. కేంద్రంలో బీజేపీ బలహీన పడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ధి పొందవచ్చు. బీజేపీ ఎంత బలహీనపడినా, కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అనుమానమే. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి, కాంగ్రెస్÷–కు సవాలుగా ఉన్నాయి. తమ రాష్ట్రాలలో బీజేపీని, కాంగ్రెస్‌ను ఓడించిన ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ఈ క్రమంలో అధికారంలో కొనసాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ గత బిఆర్ఎస్ పాలనకు భిన్నంగా నడుచుకోవాలి. మాటలు, పదేపదే విమర్శలు కట్టిపెట్టి ప్రజల కోం అంతా కలసి పనిచేయాలి. హైదరాబాద్ భూముల వివాదాన్ని పక్కన పెట్టాలి. వాటిని అమ్మాలన్న ఆలోచనను పక్కకు పెట్టాలి. అందుకు ప్రత్యమ్నాయంగా ఉచిత పథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే పార్టీకి ఆదరణ పెరుగుతుంది. పార్టీని, ప్రభుత్వాన్ని ఇలాగే కొనసాగిస్తే కాంగ్రెస్ గత చరిత్ర పునరావృతం కాగలదు.

# డిఎంహెచ్ఓ ను కలిసిన గిరిజన నాయకులు



**:-తొర్రూరు** :మహ బూబాబాద్ జిల్లా నూతన డిఎంహెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన భూక్య రవి రాథోడ్ ను బుధవారం గిరిజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తొర్రూర్ మండల గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షుడు ధారావత్ జైసింగ్ నాయక్ మాట్లాడుతూ గిరిజన బిడ్డ జిల్లా డిఎంహెచ్వో గా బాధ్యతలు స్వీకరించడం సంతోషకరమన్నారు. జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం డిఎంహెచ్ఓ రవి రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్యం అందే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. వైద్యం సక్రమంగా అందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ జాదవ్, ధరావత్ బాలు, ధారావత్ శశి తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ పోస్టర్ను బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వణిజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిసలు కాకూడదన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. కళాశాల విద్యార్థులు విద్యార్థినిలు యాంటీ డ్రగ్స్ మీద వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర?చంద్రరావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ బి.వెంకన్న డాక్టర్ వెంకటేశ్వర్లు డాక్టర్ విద్యా ప్రవీణ డాక్టర్ సుస్మిత రజిని అనురాధ అంజనాదేవి డాక్టర్ సునీత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమ ను సూర్తీగా తీసుకోవాలి.స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్



**నారాయణపేట్ జిల్లా :** బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటి మను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ అన్నారు.బుధవారం కలె క్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని కొనియాడారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు కులాలను ఏకం చేసి భూస్వాములు, మొగలాయిలు, శిస్తుల రూపంలో పన్నుల వసూళ్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందరరేగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెలారే అధికారి అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ రషీద్, గౌడ సంఘం నాయకులు సతీష్ గౌడ్ గురునాథ్ గౌడ్ శ్యాంసుందర్ గౌడ్ చంద్రశేఖర్ గౌడ్ శేఖర్ గౌడ్, భరత్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ ,శివకుమార్ గౌడ్, క్రాంతి కుమార్ గౌడ్, అశోక్ గౌడ్,వార్డెన్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గంలో బంజారాలకు స్థానం కల్పించాలి



**తొర్రూరు** :తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్ కి స్థానం కల్పించాలనీ లేకుంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటి ముట్టడికి పిలుపునిచ్చిన బంజారా విద్యార్థి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ జేఏసీ నాయకుడు రాజ్ కుమార్ నాయక్ ని బుదవారం తెల్లవారుజామున మహబూబాద్ జిల్లా తొర్రూరు మండలం టిక్య తండాలో నిర్బంధంగా అరెస్టు చేసి తొర్రూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందరరేగా రాజకుమార్ నాయక్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో బంజారాలు దాదాపుగా 30 లక్షలు జనాభా కలిగివున్నా మంత్రి పదవి ఇవ్వకపోవడం తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించండి

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్ ఏప్రిల్02:**తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభు త్వానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు.ఈ బిల్లు ద్వారా బీసీ ఉప కులాలలో ఉన్న అన్ని వర్గాలకు మరింత మెరుగ్గా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించవచ్చని తెలిపారు. బీసీ కుల గణన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఒక సాహసోపేత నిర?యమని పేర్కొన్నారు. ఈ బిల్లు కు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చి బిల్లు ఆమోదానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,బీసీ ఎమ్మెల్యేలు, బీసీ మేధావులు,బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం

## అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**హస్తినా పాలకుల వెన్నులో వణుకు పుట్టించిన తొలి తెలంగాణ తేజం గోల్కొండ కోటపై మొగలాయిల పెత్తనాన్ని ధిక్కరించి తమ సమాజ స్థాపనకు ప్రాణాలను ఫణంగా పెట్టిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కార్యాలయం సిబ్బంది సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని క్షత్రియుడే కత్తి పట్టాలన్న సూత్రాన్ని ఓ యోధుడు మార్చాడని సబ్బండ వర్ణాల బలగంతో రాజ్యాధికారం సంపాదించాడని ఆయన అన్నారు. రాజ్యాధికారం గురించి ఆలోచించడమే పాపమైన కాలంలో సింహాసనాన్ని అదీ ష్టించిన బహుజన చక్రవర్తి నవాబుల సుబేదారిగా మారిన అగ్రవర్ణ దోపిడీ వ్యవస్థ పై తిరుగుబాటు చేసిన ధైర్యశాలి అని అన్నారు. 17వ శతాబ్దంలోనే తెలంగాణ గడ్డపై పోరు విత్తనాలు నాటిన విప్లవకారుడు, బలహీన వర్గ కుటుంబంలో పుట్టి రాచరిక పునాదులను కదిలించిన ధీరధాతుడు సర్వాయి పాపన్న గౌడ్ అని తెలంగాణ పౌరుషాన్ని పోత పోసుకున్న సర్వాయి పాపన్న వరంగల్ జిల్లా కిలాసపూర్ లో జన్మించాడని తండ్రి చిన్నప్పుడే మరణించడంతో తల్లి సర్వస్వమై పాపన్న పెంచి రాచరిక వ్యవస్థ నీడలో జమీందారులు జాగిర్దారులు భూస్వామ్య దొరలు సాగిస్తున్న అరాచకాలను ప్రత్యక్షంగా చూసి అతని కులవృత్తిని వదిలిపెట్టి ప్రజల కోసం మొత్తం బహుజన కులాలను ఏకం చేసి గేరిల్లా సైన్యాన్ని తయారుచేసి అగ్రకుల భూస్వాములు వ్యాపారుల గడిలపై దాడి చేసి ఆ సంపదను బహుజన పేదలకు పంచి ఇచ్చాడని తెలిపారు. అలాగే గదిలో బందీలుగా మగ్గుతున్న అణగారిన కులాల ప్రజలను విడిపించి చిన్నచిన్న సంస్థానాలను ఆక్రమించి రాజ్యాన్ని విస్తరించాడని స్వయం సమృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేశాడని కులవృత్తులను ప్రోత్సహించి వేలాది ఎకరాల్లో తాటి ఈత జిలుగు చెట్లను నాటించాడని దక్కన్ సామ్రాజ్యంపై ఢిల్లీ పెత్తనాన్ని ధిక్కరించి గోల్కొండ కోటపై బహుజన స్వాతంత్ర బహుట ఎగరవేసిన సర్దార్ పాపన్న పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిని ఇందిరా కలెక్టర్ కార్యాలయంలోని అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచి పోయే పథకం సన్న బియ్యం పంపిణీ

## వెలిజర్ల గ్రామ కాంగ్రెస్ నేతలు



**షాద్ నగర్ ఏప్రిల్02:**మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తుందని ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర? పాలన అందిస్తున్నారు. పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు భారతదేశంలో ఇటువంటి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు ఉగాది నాడు హుజూర్ నగర్ వేదికగా సియం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ప్రారంబించారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీని ప్రారంబించిందని అన్నారు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న బిపిఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి దొడ్డు బియ్యం బదులుగా ఆరు కిలోల సన్న బియ్యం లభిస్తాయని తెలిపారు
సోనియాగాంధీ జాతీయ ఆహార భద్రతా చట్టం తెచ్చినందుకు, ఆమెను "పేదలకు అన్నం పెట్టిన తల్లి అని ప్రశంసించారు. "ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వెలిజర్ల గ్రామంలో రేషన్ షాపులో గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగిందిఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదయ్య, రేషన్ డీలర్ అనిమీ కల్పన,వెలిజర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు కటికెల తిరుపతి యాదవ్, శివ రాజు గౌడ్, మధుసూధన్ రెడ్డి,జాంగారి నర్సింహ, కాంగ్రెస్ యువ నాయకుడు జాంగారి రవి, కందురి ముకుంద గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, దేవగిరి కృష?,అనిమి గణేష్ గౌడ్, చిన్న శివరాజ్ గౌడ్, కావాలి నర్సింహ కెవి ఎం, జనుముల యధయ్య, దాస్య నాయక్, అన్వర్, తుప్పరి వెంకటయ్య, ఏర్ర పెంటయ్య,వట్టెల మహేష్ యాదవ్, పల్లటి ప్రవీణ్, మట్ట జంగయ్య గౌడ్, శ్రీను నాయక్, రోష య్య ,దిర్శణం సాయి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం సూర్తిదాయకం జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

## కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి.రమణ



**-తొర్రూరు** :రాచరికాన్ని ఎదిరించి స్వేఛ్ఛ కోసం గోల్కొండను ఆక్రమించి ఉద్యమించిన మహనీయుడు, ప్రజలకు స్వేఛ్ఛ కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి పాపన్న గౌడ్ అని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి.రమణ అన్నారు.డివిజన్ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలను గౌడ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విశ్రాంతి ముందు ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో చత్రపతి శివాజీ మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజులు మాత్రమే మొగల్ పాలనకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాటం చేసి తరిమికొట్టారని, పేద ప్రజలకు అండగా నిలిచి దోపిడి పాలనకు వ్యతిరేకంగా భారత మాత ఉక్కు సంకెళ్లను తెంచడానికి ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేశారని అన్నారు. పాపన్న గౌడ్ తెలంగాణ ప్రాంతంలోని జనగామ జిల్లా కిలాసపూర్ గ్రామంలో సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే పెత్తందారు, జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను సూర్తీగా తీసుకొని రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు,గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గునిగంటి మోహన్, జిల్లా అధ్యక్షుడు ఎం.వెంకన్న మండల ప్రధాన కార్యదర్శి దీకొండ మధు, జిఎస్పిఎస్ అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్,కెఎస్ పిఎస్ అధ్యక్షుడు నాగపురి అశోక్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె.మహేష్ కుమార్ గౌడ్,ఎస్ఎస్ పిజిఏ అధ్యక్షుడు చీకటి అశోక్ గౌడ్,అధ్యక్షుడు నిమ్మల శేఖర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు కనక మహాలక్ష్మి గౌడ్,సంఘం నాయకులు చామకూరి ఐలయ్య గౌడ్, చీకటి శ్రీనివాస్, మోడం వెంకన్న, అనపురం వెంకన్న,సోమయ్య గౌడ్,శోభన్ బాబు,నిమ్మల వెంకన్న, జలగం రామ్మూర్తి గౌడ్, కోటగిరి కుమార్,తాళ్లపల్లి బిక్షం గౌడ్, మోడం సోమ నర్సయ్య, కుంభం జగన్నాథం,కొయ్యడ సాంబశివ, మెరుగు రమేష్,ఊడుగుల రాజ్ కుమార్, పెరుమాండ్ల రవి, మహేష్ గౌడ్, గట్టు కమలాకర్,జలగం రవి, పనస ప్రవీణ్ గౌడ్,ఎల్లా గౌడ్, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

# కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా

## ఎన్ ప్రవీణ సహాయ కార్యదర్శిగా సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు నియామకం




**షాద్ నగర్ ఏప్రిల్02:**షాద్ నగర్: కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) తెలంగాణ రాష్ట్ర కార్యద ర్శిగా శ్రీమతి ఎన్ ప్రవీణ, సహాయ కార్యదర్శిగా సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు లు నియమించబడ్డారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు ప్రీతి ప్రమోద్ రాయ్ పాండ్యా నుండి నియామక పత్రం జారీ చేయగా జాతీయ కార్యదర్శి సతీష్ బాబు, జాతీయ కార్యవర్గ సభ్యురాలు హరిప్రియ,తెలంగాణ అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి ల ద్వారా నియామక పత్రాలు ప్రవీణ, వెంకన్నబాబులు అందుకున్నారు. ఈ సందరరేగా జాతీయ న్యాయ సలహాదారులు విశ్రాంత జడ్జి మల్యాద్రి మాట్లాడుతూ.. జాతీయ వినియోగదారుల సంఘం చాలా గొప్పదనం ప్రతి వ్యక్తి ఒక కన్స్యూమర్ అని, సమాజంలో నాణ్యత ప్రమాణాలు సరిగ్గా ఉండేలా ప్రతి కన్స్యూమర్ కి అందుబాటులో ఉండి సేవలందించాలని నూతనంగా నియ మితులైన కార్యదర్శి ప్రవీణ,సహాయ కార్యదర్శి డాక్టర్ వెంకన్న బాబులకు సూచనలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మా మిడి భీమిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర నలుమూలలా జిల్లాల వారీగా డివిజన్ల వారీగా మండలాల వారీగా గ్రామస్థాయిలో సైతం కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ సిసిఐ సంస్థను వ్యాపింప చేస్తామని ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించి సమాజాన్ని మేలుకొలిపే విధంగా మా కార్యాచరణ ఉండబోతుందని అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ న్యాయమూర్తులు చంద్రయ్య, నారాయణ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ప్రొఫెసర్ శ్రీరాములు, రాష్ట్ర ఎంసీ నెంబర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఏవి రావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుప్రజ, సిసిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా మేనేజింగ్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా మాపై ఎంతో నమ్మకం ఉంచిరాష్ట్ర కార్యదర్శిగా సహాయ కార్య దర్శిగా నియ మించడానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమిరెడ్డికి జాతీయ కార్యవర్గ సభ్యురాలు హరిప్రియ లకు ప్ర వీణ, డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు కృతజ్ఞతలు తెలియజేశారు..

# సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు**




**తేదీ, ఏప్రిల్ 02, 2025- నిర్మల్:**-జిల్లా మామడ మండల కేంద్రంలోని రేషన్ షాపును కలెక్టర్ అభిలాష్ అభినవ్ బుధవారం సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, సకాలంలో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్ ఏప్రిల్02:**గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం ఢిల్లీ లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...17వ శతాబ్దాంలో జన్మించిన సర్వాయి పాపన్నగౌడ్ కులవృత్తి చేసుకుంటూ జీవించేవాడని చెప్పారు. తురుష్క, మొగలుల పాలనలో సైనికుల ఆగడాలను ఎదిరించి గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, సహచర ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,శ్రీహరి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీర్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ లో సిపిఐ ఎం ఆధ్వర్యంలో నిరసన



**మరిపెడ :**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మొద్దంటూ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపిన వామపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడాన్ని నిరసిస్తూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక గోవిందరెడ్డి షాప్ సెంటర్లో నిరసన చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను ఆపాలని ప్రజాసంఘాల నాయకులపై కేసులను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా సర్వే నెంబరు 25 లో 400 ఎకరాల యూనివర్సిటీ ప్రభుత్వం అమ్మటానికి వేలం వేస్తుందని వీరయ్య ఆరోపించారు. భూములను అమ్మటం వలన పర్యావరణం దెబ్బతింటుందని జీవ వైవిధ్యం నాశనం అవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు చదువుకోవటానికి పోతాయని పరిశోధన సంస్థలను ఎలా ఏర్పాటు చేస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ భూమి పరిరక్షణ కోసం విద్యార్థుల విద్యార్థులు చేస్తున్న పోరాటానికి సిపిఐ ఎం భవిష్యత్తులో పార్టీ మద్దతు అండగా ఉంటామన్నారుఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, నాయకులు బాణాల రాజన్న,కందాల రమేష్, కొండ ఉప్పలయ్య, నందిపాటి వెంకన్న, ఎర్ర వెంకన్న, వడ్లకొండ గంగరాజు, తదితరులు పాల్గొన్నారు

# చికెన్ వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో పారవేస్తే లైసెన్స్ రద్దు చేస్తాం

**మద్దూరు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్**



**మద్దూరు, (ఏప్రిల్ 2) :** మద్దూరు పట్టణంలో చికెన్ అమ్మే వ్యాపారస్తులు సాయంత్రం చీకటి పడిన తర్వాత సమీ పంలోని చెరువు కట్టలపై చికెన్ వ్యర్థాలను పారవే స్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, దీనివల్ల చెరువు నీరు కలుషితమవ్వడమే కాకుండా వ్యర్థాల వల్ల వెలువడే దుర్గంధమైన వాసనతో ప్రజలు అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉందని కావున చికెన్ వ్యర్థాలను డంప్ యార్డుకు తరలించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో, సమీపంలో ఉన్న చెరువు కట్టలపై పారవేసినచో వ్యాపార లైసెన్స్ రద్దు చేస్తామని వ్యాపారస్తులను హెచ్చరించారు. అలాగే చికెన్, మటన్ సెంటర్ లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

# బకాయి పడ్డ ట్రైకార్ రుణాలను లబ్ధిదారుల ఖాతాలో వెంటనే జమ చేయాలి

**తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) జిల్లా కలెక్టరేట్ లో పరిపాలన విభాగ అధికారి కి మెమొరాండం ఇవ్వడం జరిగింది**



**మహబూబాబాద్ :**తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో పరిపాలన విభాగ అధికారి కి మేము రాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ వెంకన్న నాయక్, భూక్య హరినాయక్ లు మాట్లాడుతూ
రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని రాష్ట్రప్రభుత్వం హడావిడిగా ప్రారంభించడం పట్ల అనేక అనుమానాలు కలుగుతున్నా యన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019-2021 సంవత్సరాల్లో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులను స్వీకరించి అందులోనుండి 30 వేల మందికి రుణాలను మంజూరు చేస్తూ లబ్దిదారులుగా గుర్తించిందన్నారు. వీరి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడంతో లబ్దిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు.30 వేల మంది గిరిజన యువతీ యువకులకు రుణాలను మంజూరు చేసి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు వేయకుండా రద్దు చేయాలనే కుట్రలు చేస్తోందని ఆరోపించాయి. ప్రభుత్వం లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయకుండానే హడావిడిగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టడం లబ్దిదారుల్లో తీవ్ర ఆందోళన కలుగుతోందని అన్నారు.వీరందరూ రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కొరకు కొత్తగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి వెళితే ఇప్పటికే రుణాలు తీసుకున్నట్టు చూపిస్తూ ఆన్ లైన్ దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయని ఆరోపించారు.దీనితో లక్షలాదిమంది గిరిజన యువత రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాలు పొందకుండా 30 వేల మంది అనర్హులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మంది యువతకు రుణాలు ఇవ్వడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పతకాన్ని ప్రారంభించింది. గత 50 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ట్రైకార్ సమస్త ద్వారా గిరిజన యువతి యువకులకు రుణాలు మంజూరు చేస్తున్నారని అటువంటి ట్రైకార్ సంస్థను నిర్వీర్యం చేయడానికే రాజీవ్ యువ వికాసం పథకంలో విలీనం చేసిందని ఆరోపించారు. ట్రై కార్ సంస్థలో యూనిట్ కాస్ట్ 50 వెలనుంది 10 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉండగా ఈ పథకంలో నాలుగు లక్షల వరకే రుణ సౌకర్యాలు కల్పించడం అన్యాయమన్నారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి కొరకే దరఖాస్తుల గడువును కూడా తక్కువ సమయం ఇచ్చిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ట్రై కార్ సంస్థలో పెండింగ్ లో ఉన్న 219 కోట్ల రుణాలను విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్, పార్వతి, కిరణ్ నాయక్, శంకర్ నాయక్, హుస్సేన్ నాయక్, గోర్ సిక్ వాడి నాయకులు లావుడియా హరిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చౌక ధర దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభం



**మద్దూరు, (ఏప్రిల్ 2) :** రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండుగ సందర్భంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మద్దూరు మండల కేంద్రం తో పాటు దోరేపల్లి, ఖాజీపూర్ గ్రామాలలో బుధవారం ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మద్దూరు పట్టణ కేంద్రంలోని 2 వ చౌక ధర దుకాణం దగ్గర ధమగాన్ పూర్ పిఎసిఎస్ చైర్మన్ నరసింహ, కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ భీములు డి.ఎస్.ఓ సైదులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధనికులతోపాటు బీద కుటుంబానికి చెందినవారు కూడా అనేక పోషకాలతో కూడుకున్న సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహ రెడ్డి, తహసిల్దార్ మహేష్ గౌడ్, ఎంపీఓ రామన్న, ఆర్ ఐ శ్రీనివాస్ గౌడ్ మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బర్ల పెద్ద మల్లికార్జున్, చిన్న మల్లికార్జున్, సంజీవ్, మైనార్టీ నాయకులు రహీం, సురేందర్, కనకప్ప, పెద్ద వీరారెడ్డి, చంద్రప్ప, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి మరువలేనిదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు



**తేదీ, ఏప్రిల్ 02, 2025 నిర్మల్:**-పట్టణంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ దొరలు, భూస్వాములు, పెత్తందార్లకు వ్యతిరేఖంగా పోరాడిన గొప్ప యోధుడని కీర్తించారు. చివరి శ్వాస వరకు అణగారిన వర్గాల పక్షాన పోరాడిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని అన్నారు. ఇటువంటి గొప్ప యోధుల జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటువంటి పోరాట యోధల చరిత్రను నేటి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. అనంతరం వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, గిరిజన సంక్షేమ అధికారి అంబాజీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శంకర్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, కుల సంఘాల నాయకులు అమరవీని నర్సా గౌడ్, అనుముల భాస్కర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమానికి వక్ఫ్ ఆస్తులు

## వక్ఫ్ సవరణకు మద్దతు ఇచ్చిన టిడిపి

**న్యూఢిల్లీ,ఏప్రిల్2:** వక్ఫ్ ఆస్తులు దుర్వినియోగం కాకుండా ముస్లింల సంక్షేమానికి వినియోగించాలన్నదే తమ డిమాండ్ అని తెలుగుదేశం పార్టీ స్పష్టం చేసింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలోటీడీపీ ఎంపీ కృష్ణ ప్రసాద్ మాట్లాడారు. వక్ఫ్ కు రూ.1.2 లక్షల కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయని అన్నారు. ఈ ఆస్తులు దుర్వినియోగానికి గురయ్యాయని తెలిపారు. ఈ ఆస్తిని ముస్లింల సంక్షేమం కోసం, మహిళల సంక్షేమం కోసం ఉపయోగించాలని తమ పార్టీ కోరుతోందన్నారు. దీనిని మెరుగుపరచాల్సిన అవసరం ఉందని తాము విశ్వసిస్తున్నట్లు తెలిపారు. జేపీసీని డిమాండ్ చేసిన మొదటి పార్టీ తమదే అని పార్లమెంట్‌లో స్పష్టం చేశారు. 97 లక్షలకు పైగా కమ్యూనికేషన్లు జరిగాయని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ బిల్లు 14 సవరణలతో వచ్చిందని.. తమ పార్టీ మూడు సూచనలు ఇచ్చిందన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన

**డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్**



**:-మరిపెడ :**మహబూ బాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరవనీయులు డాక్టర్ రాంచందర్ నాయక్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోనే పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదల కోసం పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేస్తూ అందులో భాగంగా రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా,పంటల భీమా పథకాలకు రైతన్నలు అందుకుంటున్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి, మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని బజార్లకు సిసి రోడ్లు డ్రైనేజీని నిర్మించాలి

**సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య**

**మట్టి రోడ్లను పరిశీలిస్తున్న సిపిఐ (ఎం) బృందం**



**-మరిపెడ :**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో అన్ని బజార్లకు సిసి రోడ్లు డ్రైనేజీ ని నిర్మించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు. బుధవారం సిపిఐ(ఎం) బృందం ఇంటింటా సర్వే నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు అలవాల వీరయ్య మాట్లాడుతూ జనాభా పెరిగిన కొద్దీ ఇండ్లు పెరుగుతున్నాయని. గ్రామం విస్తారంగా విస్తరిస్తున్న సందర్భంలో కాలనీలు ఏర్పడుతున్నట్లు తెలిపారు. గత వర్షాకాలంలో బీసీ కాలనీ లో వరద నీరు వచ్చి ఇండ్లు నీట మునిగాయని ప్రజలు వారికి వివరించారు. సరైన డ్రైనేజీ లేక మురికి నీరు ఇండ్లలోకి చేరుతుందని తెలిపారు. అన్ని బజార్లకు సిసి రోడ్లు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనాభా తమాషా ప్రకారం గా ఎవరికోసం వచ్చిన నిధులు వారు ఉంటున్న నివాసాలకు ఖర్చు పెట్టాలని ప్రభుత్వానికి గుర్తు చేశారు. సిపిఐ (ఎం) పోరాట ఫలితంగా 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయని ఇంకా మరికొన్ని రోడ్లు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య, మండల కమిటీ నాయకులు. బాణాల రాజన్న,నందిపాటి వెంకన్న, జిన్న లచ్చయ్య,, కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, జినక వెంకన్న, వడ్లకొండ గంగరాజు, కామెండ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**తేదీ, ఏప్రిల్ 02, 2025,నిర్మల్:**-జిల్లా పదవ తరగతి పరీక్షల చివరి రోజైన బుధవారం మామడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, సిబ్బంది, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా పరీక్షలు జరగాలన్నారు.కలెక్టర్ అభిలాష్ అభినవ్. వెంట విద్యాశాఖ అధికారి పరుశురాం, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు , సిబ్బంది ఉన్నారు.

# హైదరాబాద్‌ను వీడటంపై కీలక ప్రకటన చేసిన సన్‌రైజర్స్



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య ఉచిత పాస్‌ల విషయంలో నెలకొన్న వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది. ఐపీఎల్ 2025 సీజన్ జరుగుతున్న సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మధ్య వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. టికెట్ల విషయంలో వివాదం చోటు చేసుకుంది. లెక్కకు మించి టికెట్లను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ డిమాండ్ చేస్తుందని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆరోపించింది. దీనిపై జట్టు యాజమాన్యం బహిరంగంగానే లేఖ రాయడం జరిగింది. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే, హైదరాబాద్‌ను వదిలి వెళ్లిపోతామని సన్‌రైజర్స్ హెచ్చరించింది. అయితే సన్‌రైజర్స్ చేసిన ఆరోపణలను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఖండిచింది. వివాదం పెద్దది కావడంతో తెలంగాణ ప్రభుత్వం దీనిలోకి ఎంటర్ అయింది. సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యాన్ని హెచ్‌సీఏ బెదిరిస్తోందని వస్తోన్న వార్తలపై సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. దర్యాప్తు జరిపి నివేదికను సమర్పించాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డైరెక్టర్ జనరల్ కె శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్రికెట్ మ్యాచ్‌లకు పాస్‌లు డిమాండ్ చేస్తూ యాజమాన్యానికి ఎవరైనా సమస్యలు సృష్టించడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. నేపథ్యంలో దరాబాద్ క్రికెట్ అసోసియేషన్ , సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య నెలకొన్న వివాదం సద్దుమణిగింది. ఒప్పందం ప్రకారం 10 శాతం టికెట్లు ఇస్తామని సన్‌రైజర్స్ హైదరాబాద్ తెలిపింది. గతంలో లాగే అన్ని కేటగిరిల్లో పాసులు కేటాయించాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కోరింది. దీనికి సైతం సన్‌రైజర్స్ హైదరాబాద్ అంగీకరించింది. దీనిలో భాగంగానే హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ హైదరా బాద్ జట్టు ప్రతినిధులు సమావేశమయ్యారు. ఒప్పందం ప్రకారం 10 శాతం టికెట్లు ఇవ్వడానికి అంగీకరిం చింది. హెచ్‌సీఏకు టికెట్లు యథావిధిగా కొనసాగుతాయని సీఈవో షణ్ముగం తెలిపారు. ఇరువర్గాల మధ్య చర్చల అనంతరం ఈ వివాదానికి తాత్కాలికంగా ముగింపు పలికారు. ఈ వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి విచారణ జరుపుతోంది. ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ, బీసీసీఐ మధ్య ఉన్న ఒప్పందాల అమలుపై విజిలెన్స్ దర్యాప్తు నివేదిక అనం తరం ప్రభుత్వ నిర్ణయం వెల్లడి కానుంది. ప్రస్తుతం ఈ వివాదం హైదరాబాద్‌లోనే కొనసాగనుంది.

# ఏమిరా బాలరాజు నీ వల్ల ఉపయోగం



ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ దూకుడు కంటిన్యూ అవుతోంది. వరుసగా రెండో విజయాన్ని అందుకుందా జట్టు. ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌లల్లో రెండు విజయాలతో మొత్తం నాలుగు పాయింట్లను తన ఖాతాలో వేసుకుంది. పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించింది పంజాబ్ కింగ్స్. ఇప్పుడు లక్నో సూపర్ జెయింట్స్‌ను మట్టికరిపించింది. మంగళవారం రాత్రి లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏక్నా స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఎనిమిది వికెట్ల తేడాతో విజయదుందుభి మోగించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన లోకల్ టీమ్ లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో ఏడు వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. నికొలస్ పూరన్ టాప్ స్కోరర్. 44 పరుగులతో అదరగొట్టాడు. మిడిలార్డర్ బ్యాటర్ ఆయుష్ బదోనీ 30 బంతుల్లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్‌తో 41, చివర్లో అబ్దుల్ సమద్ 12 బంతుల్లో రెండు సిక్సర్లు, రెండు ఫోర్లతో 27 పరుగులతో మెరుపు ఇన్నింగ్ ఆడాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్ ఈ స్కోర్‌ను ఊదిపడేసింది. ఆడుతూ పాడుతూ విజయాన్ని అందుకుంది. మూడో ఓవర్‌లోనే ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య వికెట్ కోల్పోయినప్పటికీ- పెద్దగా ఒత్తిడికి గురి కాలేదా జట్టు. మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్- 69, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్- 52 (నాటౌట్), నేహల్ వాధ్వా- 43 (నాటౌట్) పరుగులతో జట్టును విజయతీరాలకు చేర్చారు. 16.2 ఓవర్లల్లో రెండు వికెట్ల నష్టానికి 177 పరుగులతో విజయాన్ని అందుకుంది పంజాబ్ కింగ్స్. ఈ గెలుపుతో పంజాబ్ కింగ్స్ నెట్ రన్‌రేట్‌ను భారీగా మెరుగుపడింది. పాయింట్ల పట్టికలో రెండో స్థానా నికి దూసుకెళ్లింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టాప్ పొజీషన్‌లో కొనసాగుతోంది. ఈ మ్యాచ్‌లో కూడా విఫలం అయ్యాడు కెప్టెన్ రిషభ్ పంత్. ఎక్కువ సేపు క్రీజ్‌లో నిలవలేకపోయాడు. అయిదే బంతులను ఎదుర్కొన్నాడీ వికెట్ కీపర్ బ్యాటర్. రెండు పరుగులే చేశాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల బౌలింగ్‌లో యుజ్వేంద్ర చాహల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అంతకుముందు ఢిల్లీ కేపిటల్స్‌పై డకౌట్. ఆ తరువాత సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో 15 పరుగులకే పరిమితం అయ్యాడు. ఇది- లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంఛైజీ ఓనర్ సంజీవ్ గోయెంకాకు ఆగ్రహానికి గురి చేసినట్టయి ంది. రిషభ్ పంత్‌ను మందలించడం కనిపి ంచింది. పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్ సమయంలో ఈ ఘటన చో టు చేసుకుంది. గోయెంకా.. పంత్ వద్ద నిల్చుని వేలెత్తి మాట్లా డిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. గత సీజన్‌లో అప్పటి కెప్టెన్ కేఎల్ రాహుల్‌తోనూ ఇలాగే బిహేవ్ చేశారాయన.

# ఈ ఓవరాక్షన్‌కు ఎంత పనైంది



ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ దూకుడు కంటిన్యూ అవుతోంది. వరుసగా రెండో విజయాన్ని అందుకుందా జట్టు. ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌లల్లో రెండు విజయాలతో మొత్తం నాలుగు పాయింట్లను తన ఖాతాలో వేసుకుంది. పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించింది పంజాబ్ కింగ్స్. ఇప్పుడు లక్నో సూపర్ జెయింట్స్‌ను మట్టికరిపించింది. మంగళవారం రాత్రి లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏక్నా స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఎనిమిది వికెట్ల తేడాతో విజయదుందుభి మోగించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన లోకల్ టీమ్ లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో ఏడు వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. నికొలస్ పూరన్ టాప్ స్కోరర్. 44 పరుగులతో అదరగొట్టాడు. మిడిలార్డర్ బ్యాటర్ ఆయుష్ బదోనీ 30 బంతుల్లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్‌తో 41, చివర్లో అబ్దుల్ సమద్ 12 బంతుల్లో రెండు సిక్సర్లు, రెండు ఫోర్లతో 27 పరుగులతో మెరుపు ఇన్నింగ్ ఆడాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్ ఈ స్కోర్‌ను ఊదిపడేసింది. ఆడుతూ పాడుతూ విజయాన్ని అందుకుంది. మూడో ఓవర్‌లోనే ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య వికెట్ కోల్పోయినప్పటికీ- పెద్దగా ఒత్తిడికి గురి కాలేదా జట్టు. మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్- 69, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్- 52 (నాటౌట్), నేహల్ వాధ్వా- 43 (నాటౌట్) పరుగులతో జట్టును విజయతీరాలకు చేర్చారు. 16.2 ఓవర్లల్లో రెండు వికెట్ల నష్టానికి 177 పరుగులతో విజయాన్ని అందుకుంది పంజాబ్ కింగ్స్. ఈ గెలుపుతో పంజాబ్ కింగ్స్ నెట్ రన్‌రేట్‌ను భారీగా మెరుగుపడింది. పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టాప్ పొజీషన్‌లో కొనసాగుతోంది. పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్‌లో రెండు వికెట్లను కూడా దిగ్వేష్ రాఠీ ఖాతాలో పడ్డాయి. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్‌లను పెవిలియన్ దారి పట్టించాడీ లెగ్ బ్రేక్ బౌలర్. తన నాలుగు ఓవర్ల కోటాలో 30 పరుగులే ఇచ్చి రెండు వికెట్లను అందుకున్నాడు. ఆ ఆనందం అతనికి నిలవకుండా పోయింది. భారీ జరివానాను ఎదుర్కొన్నాడు దిగ్వేష్. ప్రియాన్ష్ ఆర్య అవుట్ అయినప్పుడు అతని వద్దకు వెళ్లి.. చేతిపై ఏదో రాస్తున్నట్లు ప్రవర్తించాడు. గతంలో ఓ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఇదే తరహాలో లక్నో సూపర్ జెయింట్స్‌ను వెక్కించింది. ఇప్పుడు దానికి ప్రతీకారంగా అన్నట్లు వ్యవహరించాడు. ఇది ఫైన్‌కు దారి తీసింది. అతనికి చెల్లించాల్సిన మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత పడింది. అలాగే- ఓ డీమెరిట్ పాయింట్‌ను ఎదుర్కొనాల్సొచ్చిందతనికి.

# స్వంత మైదానంలో హ్యాట్రిక్ కొడతారా.. గుజరాత్‌ను ఛాలెంజ్ చేస్తారా



ఈ సీజన్‌లో బెంగళూరు వాసులకు మాత్రం ఐపీఎల్ మ్యాచ్‌ను నేరుగా వీక్షించే అవకాశం రాలేదు. అయితే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాత్రం వరుస విజయాలతో మంచి జోష్ మీద ఉంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో విజయాలు సాధించింది. ఈ రోజు సొంత గడ్డపై మ్యాచ్ ఆడబోతోంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో కాస్త ఆలస్యంగా ఐపీఎల్ సంబరాలు మొదలవుతున్నాయి. తాజా సీజన్‌లో ఇప్పటికి పదికి పైగా ఐపీఎల్ మ్యాచ్‌లు పూర్తయ్యాయి. అయితే ఇప్పటివరకు ఈ సీజన్‌లో బెంగళూరు వాసులకు మాత్రం ఐపీఎల్ మ్యాచ్‌ను నేరుగా వీక్షించే అవకాశం రాలేదు. అయితే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాత్రం వరుస విజయాలతో మంచి జోష్ మీద ఉంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో విజయాలు సాధించింది. ఈ రోజు సొంత గడ్డపై మ్యాచ్ ఆడబోతోంది బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగబోయే మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో ఆర్సీబీ తలపడబోతోంది. ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైజర్స్ టీమ్‌లను ఓడించి జోరుమీదుంది. ఈ రోజు మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో కూడా గెలుపొంది హ్యాట్రిక్ సాధించాలని ఉవిళ్లూరుతోంది. ఆయా జట్ల సొంత మైదా నాల్లోనే ఆ జట్లను ఓడించింది. మరి, తాజాగా హోమ్ గ్రౌండ్ అడ్వాంటేజ్‌ను బెంగళూరు చూడాలి.

# ఆర్ఆర్ డాషింగ్ ఓపెనర్ సంచలనం ఆ జట్టుకు గుడ్‌బై



టీమిండియా డాషింగ్ ఓపెనర్, యువ బ్యాటింగ్ సంచలనం యశస్వి జైస్వాల్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యాన్ని వహిస్తోన్న ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్.. తన సొంత జట్టు ముంబైకి గుడ్‌బై చెప్పబోతోన్నాడు. గోవా తరఫున ఆడాలని నిర్ణయించుకున్నాడు. 2025- 26 సీజన్ ఆరంభంలోనే గోవాకు తరలి వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. దేశవాళీ క్రికెట్‌లో గోవాకు అతను కేప్టెన్‌గా అపాయింట్ అయ్యే అవకాశం ఉందని టైమ్స్ ఆఫ్ ఇండియా తెలిపింది. ఈ మేరకు ఓ కథనాన్ని ప్రచురించింది. గోవా తరఫున ఆడటానికి వీలుగా త్వరలోనే ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు నో అబ్జక్షన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయనున్నట్లు పేర్కొంది. ముంబై తరఫున 2019లో తొలి ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ఆడాడు యశస్వి జైస్వాల్. ఛత్తీస్‌గఢ్‌తో వాంఖెడే స్టేడియంలో జరిగిన అరంగేట్రం మ్యాచ్‌తోనే ఆకట్టుకున్నాడు. ముంబై తరఫున ఇప్పటివరకు 36 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లను ఆడిన జైస్వాల్.. 3,712 పరుగులు చేశాడు. ఇందులో 12 చొప్పున సెంచరీలు, హాఫ్ సెంచరీలు ఉన్నాయి. జాతీయ జట్టులో చోటు లభించిన నేపథ్యంలో రంజీ ట్రోఫీల్లో ముంబై తరఫున యశస్వి జైస్వాల్ పెద్దగా ఆడట్లేదీ మధ్య. ఈ ఏడాది జనవరిలో జమ్మూ కాశ్మీర్‌తో జరిగిన మ్యాచ్ చివరిది. ఇందులో తొలి ఇన్నింగ్‌లో నాలుగు, రెండో ఇన్నింగ్‌లో 26 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో కూడా ఇప్పటివరకు చెప్పుకోదగ్గ ఇన్నింగ్ ఒక్కటీ నమో దు చేయలేదు. గువాహటిలో చెన్నైసూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నాలుగు పరుగులకే అవు ట్ అయ్యాడు. అంతకుముందు కోల్‌కత నైట్ రైడర్స్‌ను ఎదుర్కొన్న మ్యాచ్‌లో 24 బంతుల్లో 29 పరుగుల చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ జైస్వాల్ చేసింది ఒక్క పరుగే.

## నాతో పాటు ఆడిన వారు ఇప్పుడు కోచ్‌లుగా ఉన్నారు.. నేనేం చేయాలో నాకు తెలుసు: రోహిత్ శర్మ




రోహిత్ శర్మ ఐపీఎల్‌లో ముంబై టీమ్‌కు ఐదు ఐపీఎల్ టైటిళ్లు అందించాడు. అయితే గతేడాది అతడిని ముంబై యాజమన్యం నాయకత్వ బాధ్యతల నుంచి తప్పించింది. హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రోహిత్ శర్మ తన కెరీర్ గురించి మాట్లాడాడు. రోహిత్ శర్మ టీమిండియా కెప్టెన్‌గా, ఐపీఎల్ ముంబై ఇండియన్స్ సారథిగా ఎన్నో చిరస్మరణీయ విజయాలు సాధించిన ఆటగాడు. ఐపీఎల్‌లో ముంబై టీమ్‌కు ఐదు ఐపీఎల్ టైటిళ్లు అందించాడు. అయితే గతేడాది అతడిని ముంబై యాజమన్యం నాయకత్వ బాధ్యతల నుంచి తప్పించింది. హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. తాజా ఐపీఎల్‌ను పరాజయాలతో ప్రారంభించిన ముంబై టీమ్ ఇటీవల కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో గెలుపొందింది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో రోహిత్ శర్మ తన కెరీర్ గురించి మాట్లాడాడు. లినా కెరీర్‌ను గమనిస్తే నేను ఎన్నో పాత్రలు పోషించాను. మొదట్లో మిడిలార్డర్‌లో ఆడా. ఆ తర్వాత ఓపెనింగ్‌కు మారాను. ఐపీఎల్‌లో వేర్వేరు జట్లకు ఆడాను. ముంబైకి కెప్టెన్సీ చేశా. ఇప్పుడు ఆటగాడిగా మారా. నాతో పాటు ఆడిన వారిలో చాలా మంది ఇప్పుడు కోచ్‌లుగా మారిపోయారు. పాత్రలు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. కానీ, నా మైండ్‌సెట్ మాత్రం మారలేదు. నా గురించి ముంబై ఇండియన్స్‌కు తెలుసు. మ్యాచ్‌ల్లో గెలుపొందాలి. ట్రోఫీలను గెలవాలి. గత కొన్నేళ్లలో మేం చాలా సార్లు విజేతలుగా నిలిచాం. ఆరంభంలో ఓటములు ఎదురైనా పుంజుకుని విజయాలు సాధించాంలి అని రోహిత్ చెప్పాడు. లిజట్టులోకి ఎవరిని తీసుకోవాలనే విషయంలో అందరికీ క్లారిటీ ఉంది. ముంబై ఇండియన్స్ కల్చర్ ఏంటో తెలుసు. దూకుడుగా ఆడే ఆటగాళ్లు మా జట్టులో ఉన్నారు. అలాగే చాలా మంది యువకులు కూడా ఉన్నారు. ట్రోఫీలు గెలవడమే మా అందరి లక్ష్యం. ముంబైకి మళ్లీ పునర్వైభవం తీసుకొస్తాంలి అని రోహిత్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

# సచిన్ కుమార్తె సారా టెండూల్కర్ సంచలన నిర్ణయం..



ఐపీఎల్ 2025లో ఇప్పటికే కావ్యాను చూస్తున్న క్రికెట్ అభిమానులకు మరో క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ గ్లోబల్ ఇ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2లో ముంబై ఫ్రాంచైజీని కొనుగోలు చేసి, యజమానిగా మారారు. ఈ విషయాన్ని డిజిటల్ ఎంటర్టై న్మెంట్, టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామి సంస్థ అయిన జెట్ సింథసిస్ ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇ-క్రికెట్ వినోద లీగ్ అయిన 300 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లను కలిగి ఉంది. దీని ప్రారంభ సీజన్ నుంచి లీగ్ మంచి వృద్ధిని సాధించింది. ఆటగాళ్ల ఆసక్తిలో ఐదు రెట్లు పెరుగుదలతో, సీజన్ 1లో 200,000తో పోలిస్తే 910,000 రిజిస్ట్రేషన్లకు చేరుకుంది. గతంలో కూడా.. నిజానికి, సారా టెండూల్కర్ గ్లోబల్ ఈ-క్రికెట్ ప్రీమియర్ లీగ్ “ముంబై గ్రిజ్లీస్” జట్టును కొనుగోలు చేసింది. ఇది 10 జట్లు పాల్గొనే గేమింగ్ లీగ్. ఈ జట్టు యజమాని అయిన తర్వాత సారా టెండూల్కర్ వెలుగులోకి వచ్చింది. సారా క్రికెట్‌కు పెద్ద అభిమాని కాగా, ఆమె తరచుగా ఐపీఎ ల్‌లో ముంబై ఇండియన్స్‌కు సపోర్ట్ చేస్తు కనిపిస్తుంది. ఆమె తండ్రి సచిన్ టెండూల్కర్ ముంబై ఇండియన్స్ తరఫున ఆడాడు. ఆమె సోదరుడు అర్జున్ టెండూల్కర్ కూడా ప్రస్తుతం అదే జట్టు లో ఉన్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో సారాకు ముంబైతో ప్రత్యేక అనుబంధం ఉందని చెప్పవచ్చు.

## శాంసంగ్ ఏసీల్లో సరికొత్త టెక్నాలజీ..స్మార్ట్ థింగ్స్ కనెక్షన్ సహా అనేక సౌకర్యాలు..



టెక్ ప్రపంచంలో శాంసంగ్ గట్టి పోటీ ఇస్తోంది. ఎప్పటికప్పుడు కొత్త ఆవిష్క రణలు తీసుకొస్తూ వినియో గదారులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా శాంసంగ్ ఇండియా బెస్పోక్ విండ్‌ఫ్రీ ఎయిర్ కండిషనర్‌లో ఒక వినూత్నమైన ఫీచర్‌ను ప్రారంభించింది. దీని పేరు “కస్టమైజ్డ్ కూలింగ్”. ఇది కూలింగ్ విధానాన్ని సౌకర్యవ ంతంగా మార్చడానికి, నిద్రను మరింత సులభతరం చేసి, విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు సహాయపడుతుంది. ఈ కొత్త ఫీచర్ (స్మార్ట్ వాచ్ లాంటివి) ద్వారా పనిచేస్తుంది. దీంతోపాటు మాన్యువల్ సర్దుబాట్ల అవసరాన్ని కూడా తగ్గించి, స్థిరమైన ఉష్ణోగ్రతను అందిస్తుంది. ప్రస్తుతం చాలా మంది ఇళ్లలో ఫ్యాన్లను కలిపి ఉపయోగిస్తారు. దీనివల్ల మాన్యువల్ సర్దుబాట్లు చేయడం అవసరం పడుతుంది.

## జాకీ చాన్ మూవీ ట్రైలర్ వచ్చేసింది



ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యం పొందిన ఫ్రాంచైజీలలో 'కరాటే కిడ్' కూడా ఒకటి. దీని లేటెస్ట్ ఫ్రాంచైజ్ 'కరాటే కిడ్: లెజెండ్స్' ఈ సినిమా మే 30న ఇంగ్లీష్, హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ఇండియాలో విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. విశేషం ఏమంటే... అదే రోజున విజయ్ దేవరకొండ 'కింగ్ డమ్' మూవీ సైతం పాన్ ఇండియా స్థాయిలో విడుదల అవుతోంది. మరి ఈ నేపథ్యంలో 'కరాటే కిడ్ : లెజెండ్స్'కు తెలుగు రాష్ట్రాలలో తగినన్ని ధియేటర్లు దొరకుతాయో లేదో చూడాలి.'కరాటే కిడ్' ఫ్రాంచైజీలో ఇప్పటివరకు లేని విధంగా, ఈ ఆరవ భాగంలో రెండు ఐకానిక్ పాత్రలు జాకీ చాన్ రాల్ఫ్ మాకియో కలిసి తొలిసారి స్క్రీన్‌పై కనిపించనున్నారు. ట్రైలర్‌లో ఆ పాత్ర కోసం వారు కష్టపడిన విధానం, వారి శిక్షణ, మిస్టర్ మియాగీ లెగసీకి ఘన నివాళిని అందించడం... చూడొచ్చు. మే 30న రాబోతున్న ఈ సినిమా కథ లీ ఫాంగ్ అనే కుంగ్ ఫూ కుర్రాడి కేంద్రంగా సాగుతుంది. అతడు తన తల్లితో కలిసి న్యూయార్క్ నగరానికి వచ్చి ఓ ప్రముఖ పాఠశాలలో చేరతాడు. అక్కడ ఒక విద్యార్థిని, ఆమె తండ్రితో స్నేహం ఏర్పడుతుంది. అయితే ఒక లోకల్ కరాటే ఛాంపియన్‌తో గొడవలు మొదలవ్వడం అతని జీవితాన్ని తలకిందులు చేస్తుంది. ఆ తరువాత ఏం జరిగిందనేది ఆసక్తికరంగా ఉండబోతోంది. తనను తానే రక్షించుకోవాలనే తీసుకుంటాడు.

# వినోదాన్ని పంచుతున్న గ్యాంగర్స్ ట్రైలర్



ప్రముఖ దర్శక నిర్మాత, నటుడు సుందర్ సి. ప్రస్తుతం 'గ్యాంగర్స్' మూవీలో హీరోగా నటిస్తున్నాడు. విశేషం ఏమంటే... 'గ్యాంగర్స్' మూవీలో సుందర్ సి పాటు వడివేలు సైతం కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఒకప్పుడు సుందర్ సి దర్శకత్వంలో పలు చిత్రాలలో నటించిన వడివేలు దాదాపు పదిహేను సంవత్సరాల తర్వాత అతనితో చేస్తున్న సినిమా ఇది. వీరిద్దరూ చివరగా 2010 లో 'నగరం మారుపక్కం'లో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. దీనికి ముందు సుందర్ సి తొలిసారి లీడ్ రోల్ చేసిన 'తలై నగరం'లో కలిసి నటించారు. ఇక సుందర్ సి. డైరెక్షన్ లో వడివేలు 'విన్నర్, గిరి, లండన్, చిన్నా' తదిదర చిత్రాలు చేశారు. ఇంతకాలానికి వీరు కలిసి నటించిన 'గ్యాంగర్స్' మూవీ ఏప్రిల్ 24న రాబోతోంది. ఈ సందర్భంగా మూవీ ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు.'గ్యాంగర్స్' మూవీలో పీటీ మాస్టర్ గా సుందర్ సి నటిస్తుంటే... అదే పాఠశాలలో అతనికి సీనియర్ గా వడివేలు నటించారు. కేథరిన్ థ్రెస్రా భగవతి పెరుమాళ్, మైమ్ గోపీ, హరీశ్ పేరడి ఇతర కీలక పాత్రలను చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే... తొంభైలనాటి కామెడీ మూవీస్ గుర్తొస్తున్నాయి. ప్రధాన పాత్రధారులు సుందర్ సి, వడివేలు ఇద్దరూ రకరకాల గెటప్స్ లో కనిపించి ప్రేక్షకులకు వినోదాన్ని పంచడానికి రెడీ అయ్యారని తెలుస్తోంది. ఈ సినిమాను ఎ.సి.ఎస్. అరుణ్ కుమార్ సమర్పణలో కుష్భూ నిర్మిస్తోంది. గత యేడాది వచ్చిన సి. సుందర్ అరణ్మణై -4 (తెలుగులో 'బాక్') రూ. 100 కోట్ల గ్రాస్ ను సాధించి హిట్ చిత్రంగా నిలిచింది. ఇక అప్పుడెప్పుడో విడుదల కావాల్సి ఆగిపోయిన 'మదగజరాజా' మూవీ సైతం ఈ యేడాది సంక్రాంతికి విడుదలై సక్సెస్ అయ్యింది. దాంతో సుందర్ సి 'గ్యాంగర్స్' మీద భారీ ఆశలే నెలకొన్నాయి. ఇదిలా ఉంటే... సుందర్ సి. ప్రస్తుతం నయనతార నాయికగా 'మూకుతి అమ్మన్ -2' సినిమాను చేస్తున్నాడు.

# సింగీతం చెప్పిన ఆదిత్య 369 ముచ్చట్లు



నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన 'ఆదిత్య 369' ఆయన కెరీర్ లోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సినిమా. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో శివలెంక కృష్ణ ప్రసాద్ 34 సంవత్సరాల క్రితం దీనిని నిర్మించారు. ఇప్పుడీ సినిమా ఏప్రిల్ 4న 4కె డిజిటలైజేషన్ తో, 5.1 సౌండ్ మిక్స్ తో జనం ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా సింగీతం శ్రీనివాసరావు అప్పటి మేకింగ్ ముచ్చట్లను గుర్తు చేసుకుని తెలిపారు. ఆయన వయస్సు ఇప్పుడు 93 సంవత్సరాలు.అప్పటి మేకింగ్ ఎక్స్ పీరియన్స్ గురించి చెబుతూ, ''చాలామంది 'బ్యాక్ టు ద ఫ్యూచర్ ' ఇన్స్పిరేషన్ తో ఈ సినిమా తీశానని అంటారు. కానీ కాదు. నేను కాలేజీ రోజుల్లోనే హెచ్. జి. వెల్స్ రచించిన నవల 'ది టైం మిషన్ ' చదివాను. అది వేరే కథ. టైం ట్రావెల్, సైన్స్, ఫిక్షన్.. ఇవన్నీ అందులో ఉంటాయి. నేను డైరెక్టర్ అయిన తర్వాత ఇది ఒక సబ్జెక్టుగా తీస్తే బాగుంటుందన్న ఆలోచనతో దానికి సంబంధించిన లైన్ ఆర్డర్ మొత్తం రఫ్ గా పెట్టుకున్నాను. ఆ తర్వాత ఇది ఎలా చేద్దాం? ఎవరితో చేద్దాం? అని ఆలోచిస్తున్నప్పుడు.. బెంగళూరు ఫ్లయిట్ లో ఎస్పీ బాలసుబ్రమణ్యంతో నేను ట్రావెల్ చేయడం జరిగింది. ఆ సమయంలో ఇద్దరం అదీ ఇదీ మాట్లాడుకుంటుండగా.. నా దగ్గర ఒక సబ్జెక్టు ఉందని నేను చెప్పడం మొదలుపెట్టాను. ఆయన ఫుల్ ఎక్సైట్ అయ్యారు. 'కాన్సెప్ట్ చాలా బాగుంది.. మనం ఇది తప్పకుండా చేయాలి' అని అన్నారు. శివలెంక కృష్ణ ప్రసాద్ గారికి తెలుసో తెలియదో.. ఎస్పీ బాలసుబ్రమణ్యం గారు ఇద్దరు ముగ్గురు పెద్ద పెద్ద ప్రొడ్యూసర్లకు స్టోరీ గురించి చెప్పారు. కానీ వారికి సైన్స్ ఫిక్షన్ అనే కాన్సెప్ట్ అర్థం కాలేదు. ఇదేదో ఒక ఫాంటసీ సినిమా అనుకున్నారు. కానీ ఎస్పీ బాలసుబ్రమణ్యం గారు మాత్రం కథను బాగా నమ్మారు. కృష్ణ ప్రసాద్ గారికి చెప్పారు. ఆయనకు కూడా సైన్స్ ఫిక్షన్ అనేటువంటి జోనర్ గురించి తెలియదు. కానీ ఆయన గొప్పతనం ఏంటంటే.. పెద్ద పెద్ద నిర్మాతలే ఇదేమిటని సందేహిస్తున్న సమయంలో ఇందులో ఏదో ఉంది అనేటువంటి ఫీలింగ్ ఆయనకు వచ్చింది. ఇది మామూలు ఫాంటసీ కాదు.. మామూలు చరిత్ర కాదు.. ఇది ఇంకేదో ఉంది.. అని చెప్పి ఒక గుడ్డి నమ్మకంతో కృష్ణ ప్రసాద్ దూకేశారు. స్విమ్మింగ్ గురించి తెలుసుకుని నీళ్లలోకి దూకడం కాదు.. ముందు నీళ్లల్లోకి దూకి స్విమ్మింగ్ నేర్చుకోవడం అన్న చందంగా చేశారు. ఆ క్రెడిట్ మొత్తం కృష్ణ ప్రసాద్ గారిదే. చాలా గట్ ఫీలింగ్‌తో ముందుకు వచ్చారు'' అని అన్నారు. మూవీ కాస్టింగ్ గురించి వివరిస్తూ, ''బాలకృష్ణ గారిని ముందు అనుకున్నాం. ఆ తర్వాత కృష్ణ ప్రసాద్ గారే ఆర్టిస్ట్‌ల సెలక్షన్ బాధ్యతను తీసుకున్నారు. హీరోయిన్ గా విజయశాంతి ఉంటే బాగుంటుందని కృష్ణ ప్రసాద్ గారు, బాలకృష్ణ గారు భావించారు. ఆమె కూడా చాలా ఎక్సైట్ అయింది. కానీ ఆమె కాల్షీట్లు సెట్ అవ్వలేదు. ఈ పర్టిక్యులర్ సబ్జెక్టుకు ఆర్టిస్ట్‌ల టైం అనేది మోర్ ఇంపార్టెంట్. కావాల్సినప్పుడు ఆర్టిస్టులు అందుబాటులో ఉండటం ఎంతో అవసరం. మోహిని అనే అమ్మాయి ఎలా వచ్చిందంటే.. మైఖేల్ మదన కామ రాజన్ సినిమాకు వర్క్ చేస్తున్న సమయంలో ఒక రోజు దర్శక రచయిత పంజు అరుణాచలం గారితో మాట్లాడుతున్నాను. ఆయనకు హార్స్ రేసులపై మక్కువ ఎక్కువ. ఎప్పుడూ హార్స్ రేసులకు సంబంధించి పుస్తకాలు పట్టుకుని ఉండేవారు. మేమిద్దరం మాట్లాడుకుంటూ ఉండగా.. ఆయన చెప్పారు. తమ హార్స్ క్లబ్ లో సెక్రటరీ కూతురు ఉంది.. చూడచక్కగా ఉంటుందంటూ మోహినిని పరిచయం చేశారు. అప్పటికే తమిళంలో ఆమె రెండు సినిమాలు చేసి ఉంది. దాంతో ఆమెను ఆడిషన్ చేశాము. యాక్టింగ్, డ్యాన్స్ చక్కగా చేస్తుంది.. పైగా అడిగినన్ని కాల్షీట్స్ ఇచ్చేందుకు కూడా ఎటువంటి అభ్యంతరం చెప్పలేదు. కెమెరామన్ పీసీ శ్రీరామ్ కూడా మోహినిని రికమండ్ చేశారు.

### వాళ్ల విడాకులతో నాకు సంబంధం లేదు.. ఇదే ఫైనల్ వార్నింగ్



చిత్ర పరిశ్రమలో గత కొన్నేళ్లుగా విడాకుల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ప్రేమ, పెళ్లి, విడాకులు అనేవి చాలా కామన్ అయిపోయాయి . ప్రేమ పెళ్లి చేసుకున్నప్పటికీ మనస్పర్థల కారణంగా కొన్ని జంటలు విడిపోవడం వారి అభిమానులకు సైతం ఊహించని షాక్ ఇస్తున్నాయి. ఇప్పటికే నాగ చైతన్య-సమంత, ధనుష్-ఐశ్వర్య రజనీకాంత్, ఆస్కార్ అవార్డు గ్రహిత ఏఆర్ రెహమాన్ దంపతులు ఇలా జంటలు విడాకులు తీసుకున్నారు.ఇక వారి బాటలోనే ప్రముఖ సంగీత దర్శకుడు, హీరో జీవీ ప్రకాశ్ కూడా గతేడాది తన భార్య తన భార్య సైంధవికి విడాకులు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలోనే రీసెంట్ గానే ఈ వ్యవహారంలో వారిద్దరూ కలిసి ఒకే కారులో కోర్టుకు రావడం చర్చనీయాంశం అయ్యింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట తమ 12 ఏళ్ల వివాహ బంధాన్ని విడాకులతో ముగించారు. అయితే జీవీ ప్రకాష్, సైంధవి విడాకులు తీసుకోవడానికి ఓ హీరోయిన్ కారణం అంటూ సోషల్ మీడియాలో ఆమెను తెగ ట్రోల్ చేస్తున్నారు.ఇండస్ట్రీలో హీరో, హీరోయిన్లకు మధ్య ఎఫైర్ నడుస్తుందని వార్తలు రావడం సహజమే. రెండు, మూడు సినిమాల్లో కలిసి నటిస్తే ఉంటాయి.

# ఏడాది తర్వాత ఓటీటీలో రజనీ మూవీ



సినిమా థియేటర్లలో ఆడకపోతే... ఎంత పెద్ద స్టార్ హీరో నటించినా... ఓటీటీలో దానికి డిమాండ్ ఉండదు. ఇక ఆ సినిమా కాంట్రవర్సీని క్రియేట్ చేస్తే... ఓటీటీ సంస్థలు స్ట్రీమింగ్ చేయడానికి వెనకడుగు వేస్తాయి. సౌతిండియన్ సూపర్ స్టార్ రజనీకాంత్ మూవీ విషయంలో అదే జరిగింది. రజనీకాంత్ ప్రధాన పాత్రధారిగా 'లాల్ సలామ్'అనే మూవీని ఆయన కూతురు ఐశ్వర్య డైరెక్ట్ చేసింది. లైకా ప్రొడక్షన్ హౌస్ దీనిని నిర్మించింది. అయితే ఇందులో ప్రధాన పాత్రలు పోషించింది విష్ణు విశాల్, విక్రాంత్. రజినీకాంత్ ముస్లీం నాయకుడిగా కీలక పాత్ర పోషించాడు. అయితే ఈ సినిమా విడుదలకు ముందు రకరకాల వివాదాలకు నెలవుగా మారింది. సినిమా కంటెంట్ మిస్ అయ్యిందని దర్శక నిర్మాతలు వాపోయారు. తమ దగ్గర ఉన్నవాటిని బేస్ చేసుకునే సినిమాను రిలీజ్ చేశారు. అయితే గత యేడాది సంక్రాంతికి రావాల్సిన ఈ సినిమా వాయిదా పడి, ఫిబ్రవరిలో విడుదలైంది. రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆశగా థియేటర్లకు వెళ్ళి ఆయన పాత్ర తీరును, సినిమా చూసి నీరసించిపోయారు. మూవీ ఏ మాత్రం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ఘోర పరాజయం పాలైంది. ఈ సినిమా ఓటీటీ హక్కుల కోసం అప్పట్లో నెట్ ఫ్లిక్స్ సంస్థ భారీ మొత్తం ఇచ్చి అగ్రిమెంట్ చేసుకుంది. సినిమా విడుదలలో జాప్యం, కంటెంట్ ఆశించిన స్థాయిలో లేకపోవడం, రజనీకాంత్ ది కేవలం కీలక పాత్ర మాత్రమే కావడంతో... ఈ సంస్థ తన అగ్రిమెంట్ ను రద్దు చేసుకుంది. దాంతో 'లాల్ సలామ్' ఓటీటీలో స్ట్రీమింగ్ కాకుండా ఆగిపోయింది. అయితే ఇప్పుడు ఇంతకాలానికి... యేడాది తర్వాత అది సన్ నెక్ట్స్ లో ఏప్రిల్ 4న స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో ఈ సినిమాను చూడలేకపోయిన వారూ, చూద్దామనుకుంటూ ఉండగానే థియేటర్లలో తీసేసిన కారణంగా ఆ కోరిక తీరని వారు.. ఇప్పుడు ఓటీటీలో చూసే ఛాన్స్ దక్కింది.

## నాలుగు భాషల్లో ఆరాధ్యదేవి శారీ



రామ్ గోపాల్ వర్మ నిర్మాణ భాగస్వామ్యం, పర్యవేక్షణలో రూపుదిద్దుకుంది 'శారీ' చిత్రం. ఏప్రిల్ 4న నాలుగు భారతీయ భాషల్లో ఈ సినిమా జనం ముందుకు వస్తోంది. ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా 'ఎ' సర్టిఫికెట్ జారీ చేశారు. తాజాగా చిత్ర బృందం సమక్షంలో ప్రీ-రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఆరాధ్యదేవి సత్య యాదు ప్రధాన పాత్రలు పోషించిన 'శారీ' సినిమాకు గిరి కృష్ణ కమల్ దర్శకత్వం వహించారు. వర్మ మూల కథను అందించారు. ఈ సినిమాను రవిశంకర్ వర్మ డైరెక్ట్ చేశారు. 'గులాబీ' చిత్రానికి సంగీతం అందించిన శశిప్రీతమ్ మరోసారి 'శారీ' చిత్రానికి వర్క్ చేశారు. వర్మ సినిమాలకు వర్క్ చేయడం తనకు ఎప్పుడూ ఆనందాన్ని కలిగిస్తుందని, తన పాటలన్నింటినీ వర్మ కే అంకితం ఇస్తున్నానని ఆయన చెప్పారు.'శారీ' సినిమా దర్శకుడు గిరి కృష్ణ కమల్ ఎంతో కాలంగా తనతో ట్రావెల్ అవుతున్నాడని, తాను చెప్పిన మూలకథను అతను డెవలప్ చేసిన విధానం నచ్చి దర్శకత్వ బాధ్యతలు అప్పగించానని రామ్ గోపాల్ వర్మ అన్నాడు. ఈ సినిమా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని, ఈ మూవీతో పరిచయం కావడం ఎంతో ఆనందంగా ఉందని ఆరాధ్యదేవి తెలిపింది. ఈ మూవీలో నటించడం తనకో వర్క్ షాప్ వంటిదని ఆమె అన్నారు. తన సహ నటుడు సత్య యాదుకు ఆరాధ్యదేవి కృతజ్ఞతలు చెప్పింది. ఈ సినిమాలో ఆరాధ్య దేవి అందంగా కనిపించడంతో పాటు పలు సన్నివేశాలలో డీ-గ్లామర్ గానూ నటించిందని, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న దారుణాలను ఈ సినిమాలో చూపించే ప్రయత్నం చేశామని దర్శకుడు గిరి కృష్ణ కమల్ చెప్పారు. ఈ ఇంటెన్స్ డ్రామాలో ప్రతి పాత్ర బలమైనదేనని, ఉందని సత్య యాదు అన్నారు.

### జపాన్‌లో దుమ్ము రేపుతున్న 'దేవర'



జూనియర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా నటించిన దేవర చిత్రం గతేడాది విడుదలై మంచి విజయాన్ని దక్కించుకుంది. చిత్రానికి మిశ్రమ స్పందన లభించినప్పటికీ రూ.500 కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టగలిగింది. కొరటాల శివ దర్శకత్వంలో నందమూరి కల్యాణ్ రామ్, మిక్కిలినేని సుధాకర్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించారు. జాన్వీకపూర్ కథానాయికగా నటించింది. బాలీవుడ్ లో రూ.65 కోట్ల గ్రాస్ కలెక్షన్లు వచ్చాయి. నెట్ ఫ్లిక్స్ లో ఈ సినిమా కొన్ని నెలలపాటు టాప్ ట్రెండింగ్ లో నిలిచింది. పలు దేశాల్లోని ప్రేక్షకులంతా చూడటంతో ఈ రేటింగ్ సాధ్యమైంది.ఆర్ఆర్ఆర్ ఏడాదిపాటు థియేటర్లలో ఆడిందిజపాన్ లో విపరీతమైన అభిమానులున్న జూనియర్ ఎన్టీఆర్ తన దేవరను కూడా అక్కడ విడుదల చేశారు.

# సెక్సీ హీరోయిన్ మనోవేదన...




ముప్పై రెండేళ్ళ పాయల్ రాజ్ పుత్ మనసు గాయపడింది. దాదాపు ఏడేళ్ళ క్రితం 'ఆర్.ఎక్స్. 100' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది ఆ సినిమా ఘన విజయం సాధించడంతో ఓవర్ నైట్ స్టార్ డమ్ ను సంపాదించుకుంది. అయితే... రాత్రికి రాత్రి గుర్తింపు అనే మాటను పాయల్ అంగీకరించేది కాదు... కొన్నేళ్ళ కృషి, పట్టుదల, పరిశ్రమ కారణంగా తనకు ఈ విజయం లభించిందని, ఇది ఓవర్ నైట్ లభించిన అదృష్టం కాదని చెబుతుండేది. అయితే... 'ఆర్.ఎక్స్. 100' మూవీ తర్వాత పాయల్ ను వెతుక్కుంటూ చాలానే అవకాశాలు వచ్చాయి. వాటిలో కొన్నింటి మాత్రమే ఆమె ఎంపిక చేసుకుంది. కానీ ఆ సినిమాలు సైతం పాయల్ ను నిరాశకు గురిచేశాయి. పైగా 'ఆర్.ఎక్స్. 100' వచ్చి సెక్సీ హీరోయిన్ ముద్ర నుండి ఆమె బయట పడలేకపోయింది. 'వెంకీమామ డిస్కో రాజా వంటి సినిమాలు చేసినా... పాయల్ కు అవేవీ పెద్దంత ఉపయోపడలేదు. సినిమాలతో పాటు 'అనగనగా ఓ అతిథి' వంటి ఓటీటీ మూవీస్ కూడా చేసింది. ఆన్‌లైన్ సినిమా టిక్కెట్లుఅవకాశం ఏ భాషలో లభించినా... దానిని పాయల్ రాజ్ పుత్ ఒడిసి పట్టుకుంది. అలా పంజాబీ, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాలలో నటించింది. ఏడాదికి రెండు మూడు సినిమాలు చేస్తూ వచ్చినా... ఆమెకు గ్రాండ్ విక్టరీని అందించిన చిత్రాలు మాత్రం లేవనే చెప్పాలి. ఇదే సమయంలో తనను తెలుగులో పరిచయం చేసిన అజయ్ భూపతి దర్శకత్వంలో మరోసారి 'మంగళవారం' మూవీలో నటించింది. కానీ ఈ సినిమా కూడా ఆమెకు పరాజయాన్నే అందించింది. దాంతో విసిగి వేసారిన పాయల్ రాజ్ పుత్ ఓ కాంట్రవర్షియల్ స్టేట్ మెంట్ ఇచ్చేసింది. సినిమాల్లో అవకాశాలు అందిపుచ్చుకోవ డానికి కేవలం ప్రతిభ ఒక్కటే సరిపోదని తేల్చి చెప్పేసింది. నెపోటిజమ్, ఫేవరెటిజమ్ ఉన్న ఈ రంగంలో రాణించడం అంత సులభం కాదని వాపోయింది. వచ్చిన అవకాశాలు చివరి నిమిషంలో చేజారిపోవడం, అర్థమౌతోంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com